R.N.I. NO. APTEL/2021/89247

epaper : www.kaanukatelugudaily.com



# కానుక

KANUKA TELUGU DAILY


తెలుగు దినపత్రిక


AP కానుక TV TG

SIMULTANEOUSLY PUBLISED FROM : HYDERABAD, RANGAREDDY, GUNTUR, VISAKHAPATNAM

సంపుటి : 5 సంచిక : 103 | గుంటూరు - విశాఖపట్నం - కృష్ణా, తిరుపతి, శ్రీకాకుళం | శుక్రవారం, ఏప్రిల్ 25, 2025 | ఎడిటర్ - ఎస్. మల్లికార్జునరావు M.Com (FCA) | పేజీలు : 8 వెల : రూ. 3.00

Circulated at Tiruathi, Chittoor, Nellore, Prakasam Dist , Bapatla, Alluri Sitharama Raju Disit, Vijayanagaram Anakapalli, Kurnool, Anantapur, Nandyal





## రాజధాని పనుల పున:ప్రారంభానికి...

# తొలి ఆహ్వానం ఆయనకే!

## నేడు ప్రధానితో చంద్రబాబు దంపతుల భేటీ!!

అమరావతి : ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయంగానూ లెక్కలు మారుతు న్నాయి. అమరావతి - పోల వరం ప్రాజెక్టులకు కేంద్రం మద్దతుగా నిలుస్తోంది.

అమరావతి పనుల రీ లాంఛ్ కోసం ప్రధాని మోదీ మే 2న ఏపీకి రానున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరితో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవటం ప్రాధాన్యత సంతరించుకుంది.

**ప్రధానితో భేటీ...** ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (శుక్రవారం) ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధానితో భేటీ అవుతున్నారు. ఈ సారి చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరితో సహా ప్రధానితో సమావేశం కావటం ఆసక్తి కరంగా మారింది. అమరావతి పనుల రీ లాంఛ్ కోసం మే 2న మోదీ ఏపీ పర్యటన ఖరారైంది.

ప్రధాని పర్య టన ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. భారీ ఏర్పాట్లు చేస్తోంది. దీంతో.. ప్రధాని మోదీని సతీ సమేతంగా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందు కోసం రేపు (25వ తేదీ)న ఢిల్లీలో ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. దాదాపు లక్ష కోట్ల విలువైన పనుల కు ప్రధాని శంకుస్థాపన చేసేలా ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రేపు సాయంత్రం 4.30 గంట లకు ప్రధానితో అప్పాయింట్ మెంట్ ఖరారైంది.

**అమరావతి కి ప్రధాని...** మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటన వేళ.. రోడ్ షో తో పాటుగా భారీ బహిరంగ సభకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. తాజాగా ప్రధాని పర్యటన వేళ ఏర్పాట్లను మంత్రి నారాయణ క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ప్రధాని చేతుల మీదగా లక్ష కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. 5 లక్షల మంది ప్రజలు ప్రధాని సభకు హాజరవుతారన్నారు. నేషనల్ హైవేకు కనెక్ట్ చేసే రోడ్లు గుర్తింపు, 11 పార్కింగ్ ప్లేస్?లు గుర్తించామన్నారు. 8 రోడ్ల ద్వారా బహిరంగ సభ వేదికకు చేరుకోవచ్చని తెలిపారు. భద్రతాపరంగానూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రధాని అమరావతికి చేరుకోగానే రోడ్ షో నిర్వహిస్తారని మంత్రి నారాయణ వెల్లడించారు.

**రోడ్ షో – భారీ సభ...** సభాప్రాంగణంలో మూడు వేదికలు ఏర్పాటు చేస్తామని, ఒక వేదిక మీద 30 మంది రాజధాని రైతులు, మహిళలు, రాజధాని పరిరక్షణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులు ఉంటారని అన్నారు. హెలిప్యాడ్ నుంచి సభావేదిక వరకు 1.1 కిలో మీటర్ల మేర ప్రధాని రోడ్ షో ఉంటుందని తెలిపారు. అమరావతిని నేషనల్ హైవేకి అనుసంధానం చేసే %జు-13, జు-15, జు%-11, సీడ్ యాక్సిస్ రహదారి పనులు పూర్తిస్థాయిలో కానందున ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఇతర రహదారులను పరిశీలించారు. మే 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పీఎం మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సభాప్రాంగణం వద్దకు వస్తారని మంత్రి తెలిపారు.




## టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలు

అమరావతి, ఏప్రిల్ 24: పాలనలో ఏఐని వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు సచివాలయంలో నిర్వహించిన ఏఐ వర్క్‌షాప్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలను డెలివరీ చేయొచ్చన్నారు. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఉంటుందని, త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని చెప్పుకొచ్చారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని చెప్పారు. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టాలన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలన్నారు. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని తెలిపారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. 2 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలని వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా.. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు వర్క్‌షాప్‌కు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చించనున్నారు.

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలించనున్నారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ ఏర్పాటు చేశారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు పాల్గొన్నారు.



## పహల్గాం ఉగ్రదాడి..

### మధుసూదన్ రావుకు నివాళులర్పించిన పవన్ కళ్యాణ్

కావలి: పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదన్ రావు మృతదేహానికి ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాళులర్పించారు. నెల్లూరు జిల్లా కావలి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అధైర్య పడొద్దని ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అంతకు ముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కావలి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ముందుంది ముసళ్ల పండుగ!

మన దేశంపై ఉగ్రదాడికి కారణమైన పాపిష్ఠి పాకిస్థాన్ కు భారత దేశం కీలెరిగి వాత పెడుతుంది. ఈ నేపథ్యంలో ఆ దేశంలో ఉన్న అన్ని దౌత్యపరమైన సంబంధాలను తెగతెంపులు చేసుకుంటున్నట్టు ప్రకటించారు. అంతేకాదు మన దేశంలో పాక్ దౌత్య కార్యాలయంలో పనిచేస్తోన్న 50 మంది పాక్ దేశస్థులను 30కి తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. మరోవైపు తాజాగా మోడీ ప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వ ట్విటర్ ఖాతా నిలిపివేస్తూ సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దీంతో ఆ దేశంతో మాటలు లేవు.. మాట్లాడాలు లేవు అన్నట్టు పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధనం చేసే దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక ఎక్స్ (ట్విటర్) ఖాతాను భారత్ బ్యాన్ చేసింది.. ఆ ట్విటర్ పేజీ ఓపెన్ చేస్తే 'విత్‌అల్డ్' అని చూపిస్తోంది. పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్థాన్ తో ఎలాంటి సంప్రదింపులు చేయమని తెగేసి చెప్పినట్టైయింది. వారితో దౌత్యపరమైన చర్చలకు ఉన్న అన్ని దారుల్ని భారత్ మూసేసింది.

అంతేకాదు భారత్, పాకిస్థాన్ ఇరు దేశాల మధ్య రాక పోకల్ని, దౌత్య సంబంధాల్ని కట్ చేసి పడేసింది. అటు సింధు జలాల ఒప్పందాన్నీ రద్దు చేసింది. ఇప్పుడు నెట్టింట కూడా పాక్ కు యాక్సెస్ లేకుండా అడ్డుకుని దిమ్మ దిరిగే షాక్ ఇచ్చింది. భారత్‌లోని పాక్ పర్యాటకులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవావాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఉగ్రవాదుల కోసం వేట సాగుతుంది. జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని ఎల్ఓసీ వెంబడి చొరబాటు ప్రయత్నాన్ని భగ్నం చేసినట్లు భారత సైన్యం తెలిపింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఆపరేషన్ జరుగుతోందని వెల్లడించింది. ఈ రోజు డిఫెన్స్ మినిస్టర్ ఆధ్వర్యంలో అఖిల పక్ష భేటీ జరగనుంది. అంతేకాదు ఈ భేటిలో భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతిపక్షంతో పాటు ఇతర పార్టీలకు వివరించే అవకాశం ఉంది. దేశ భద్రత దృష్ట్యా అన్ని పార్టీలు కేంద్రంలోని ప్రభుత్వానికి బేషరతుగా మద్దతుగా ఇవ్వనున్నట్టు తెలుస్తుంది.




# పాకిస్థాన్ కు భారత్ వరుస షాకులు!!

# మోడీ దెబ్బకు పాక్ గిలగిలా..

**భారత్ సంచలన నిర్ణయం.. పాక్‌తో అన్నిరకాల దౌత్య సంబంధాల తెగదెంపులు..** పహల్గం ఉగ్రదాడి ఘటన దేశంలో సంచలనంగా మారింది. దీనిపై భారత్ సీరియస్ అయ్యింది. ఇప్పటికే మోదీ ఆధ్వర్యంలో హైపవర్ సమావేశం కూడా జరిగింది. అయితే.. ప్రస్తుతం భారత్ సంచలన నిర్ణయం తీసుకుంది. పాక్ తో అన్నిరకాల దౌత్య సంబంధాలు తెగదింపులు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. అదే విధంగా అటారీ చెక్ పోస్టును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. సింధూజలాల ఒప్పందం కూడారద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. వీసాలను రద్దు చేసింది. పాక్ పౌరులను ఎట్టిపరిస్థితుల్లో భారత్ లోకి అనుమతించేదిలేదని భారత్ తెల్చిచెప్పింది.

పాక్.. రాయబార కార్యలయ సిబ్బందిని.. 50 నుంచి 30 కి తగ్గించారు. భారత్ లో ఉన్న పాక్ వారు.. 48 గంటల్లో వెళ్లిపొవాలని భారత్ హుకుం జారీ చేసింది. భారత్ పహల్ గామ్ ఘటనపై చాలా సీరియస్ గా ఉంది. అయితే.. గతంలో.. ఉరి, పుల్వామా తర్వాత కూడా సింధు జల ఒప్పందం నిలిపివేయబడలేదు. కానీ .. అమాయక పర్యాటకులపై పహల్గామ్ ఉగ్రవాద దాడి ఘటనను మాత్రం భారత్ చాలా సీరియస్ గా తీసుకుంది. ఈ క్రమంలో మోదీ నివసంలో.. కేంద్ర మంత్రులు, ముఖ్య అధికారుల ఆధ్వర్యంలో హైపవర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో.. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి జైశంకర్, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, జాతీయ భద్రత సలహాదారు అజిత్ ధోబాల్ తదితరుల ఆధ్వర్యంలో హైపర్ సమావేశం జరిగింది.

ఈ నేపథ్యంలో పాక్ సీఎం ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశంకు రావాలని ఇప్పటికే సీఎం... అన్నిపార్టీల నేతలకు లేఖలను రాశారు. ఈ క్రమంలో భారత్ తీసుకున్న ప్రస్తుతం నిర్ణయం మాత్రం పాక్ కు గట్టి హెచ్చరికగా చెప్పుకొవచ్చు. మొత్తంగా పాక్ ను భారత్ గట్టిగా జవాబు చెప్పాలని యావత్ భారతావని ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు. సీమాంతర ఉగ్రవాదంను కూకటి వెళ్లతో అణచివేసే దిశగా భారత్ చర్యలు తీసుకుందని చెప్పుకొవచ్చు.

కానుక






## పహల్గాం ఘటనపై మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

పట్నా: ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. "ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం" అని మోదీ అన్నారు. "పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు" అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈసందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదు" అని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.




## గత ప్రభుత్వం పంచాయతీ నిధులన్నీ నిర్వీర్యం చేసింది: పవన్ కల్యాణ్

అమరావతి: గ్రామ పంచాయతీల నిధులన్నీ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విమర్శించారు. బిల్లులు రాకపోయినా పనులు చేసిన గుత్తేదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సి.కె. కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పవన్ పాల్గొని మాట్లాడారు. "పంచాయతీరాజ్ శాఖను ఇష్టంగా తీసుకున్నా. గ్రామాలు స్వయం ప్రతిపత్తి సంస్థలుగా ఎదగాలి. పల్లెల్లో ఉండటమంటే ఇష్టం.. కానీ కుదరలేదు. అధికారులు కృషితో గ్రామాల్లో వేగవంతమైన అభివృద్ధి సాగుతోంది. గతంలో చాలా తండాల్లో పర్యటించా.. అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. చిన్న పైరవీలు చేసినా చర్యలు తప్పవు" అని పవన్‌కల్యాణ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి ఈ సందర్భంగా సంతాపం ప్రకటించారు.

## గోరంట్ల మాధవ్‌కు 14 రోజుల రిమాండ్



గుంటూరు: చేబ్రోలు కిరణ్‌పై దాడి కేసులో అరెస్టయిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆయనతో సహా ఈ కేసులో నిందితులుగా ఉన్న మొత్తం ఆరుగురికి రిమాండ్ విధించింది. ఇటీవల న్యాయస్థానం విధించిన రెండు రోజుల కస్టడీ ముగియడంతో పోలీసులు ఆయన్ని గురువారం కోర్టులో హాజరుపరిచారు. అంతకు ముందు జీజీహెచ్‌లో వైద్యపరీక్షలు చేయించారు. ఇటీవల చేబ్రోలు కిరణ్‌ను పోలీసులు గుంటూరు తీసుకువస్తుండగా అతనిపై మాధవ్ దాడికి ప్రయత్నించిన సంగతి తెలిసిందే. పోలీసు కార్యాలయంలో కూడా మరోసారి దాడికి యత్నించడంతో నగరంపాలెం పోలీసులు మాధవ్‌ను, ఆయన అనుచరులు ఐదుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్ విధించగా తొలుత రాజమండ్రి జైలుకు తరలించారు. వారికి బెయిల్ కోరుతూ మాధవ్ తరఫు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఐదు రోజులు తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు మరో పిటిషన్ వేశారు. విచారణ జరిపిన న్యాయమూర్తి.. బెయిల్ పిటిషన్‌ను కొట్టేశారు. గోరంట్ల మాధవ్ సహా ఐదుగురు నిందితులను బుధ, గురువారాల్లో రెండు రోజుల పోలీసు కస్టడీకి అనుమతించారు. తాజాగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.




నెల్లూరు, ఏప్రిల్ 24: జిల్లాలో పోలీసులు అలర్ట్ అయ్యారు. జిల్లాపై ఉగ్రనీడలు ఉన్నాయన్న అనుమానంతో ఉగ్రనీడులు, స్లీపింగ్ సెల్స్‌పై ముమ్మరంగా ఆరా తీస్తున్నారు. జిల్లాలో ఉగ్రవాదులకు ఎవరైనా సపోర్టర్స్ ఉన్నారా అనే దానిపైనా విచారణ చేస్తున్నారు. జిల్లాలో విస్తృతంగా వాహనాలను తనిఖీలు చేస్తూ అనుమానితులను విచారిస్తున్నారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో పోలీసులు హై అలర్ట్ అయ్యారు. గత రెండు రోజులుగా వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. కొన్ని బృందాలను ఏర్పాట్లు చేసి ఆరా తీస్తున్న పరిస్థితి. గతంలో జిల్లాలో చోటు చేసుకున్న కొన్ని ఘటనల నేపథ్యంలో కూడా పోలీసులు అప్రమత్తమై విచారణ చేస్తున్నారు. గతంలో బుచ్చిపాలెంకు చెందిన షేక్ ఇలియాజ్ అహ్మద్‌ను ఎన్ఐఏ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఆయనన్ను పట్టిస్తే రెండు లక్షల రివార్డు కూడా ఇస్తామని అప్పట్లో ఎన్ఐఏ చెప్పింది. షేక్ ఇలియాజ్ అహ్మద్.. పెద్ద సంఖ్యలో యువకులను నిజామాబాద్‌లో సాయుధ శిక్షణ ఇచ్చేవాడని.. మారణహోమాలకు కుట్రలు చేసినట్లు ఎన్ఐఏ అభియోగం మోపింది. ఎలాంటి ఆయుధాలు లేకుండా ప్రాణాలు తీసేలా శిక్షణ ఇవ్వడంలో నేర్పరి. ఇలియాజ్‌ను పట్టుకునేందుకు కొన్ని ఇళ్లలో సోదాలు చేసేందుకు గతంలో ఎన్ఐఏ బుచ్చిపాలెం వచ్చింది. అయితే అక్కడ కొంతమంది ముస్లిం యువకులు అడ్డగించి ఎన్ఐఏను లోపలకు రానీయకుండా అడ్డుకున్నారు. లోకల్ పోలీసులు వెళ్లినప్పటికీ ఎన్ఐఏ సోదాలు చేయలేకపోయారు. అయితే ఇటీవల నాంపల్లి కోర్టులో ఉగ్రవాది షేక్ ఇలియాజ్ అహ్మద్ లొంగిపోయాడు. ప్రస్తుతం ఇతడు రిమాండ్‌లో ఉన్నాడు. నెల్లూరు జిల్లా కోర్టులో కొన్నేళ్ల క్రితం బాంబు పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. గుర్తుతెలియని వ్యక్తులు కుక్కర్‌లో బాంబు పెట్టి పేల్చారు. అదే తరహాలో కేరళ, తమిళనాడు, చిత్తూరులో కూడా సంఘటనలు చోటు చేసుకున్నాయి. దానిపై ఎన్ఐఏ విచారణ జరిపింది. ఈ పేలుడు వెనక ఉగ్రవాదుల హస్తం ఉండవచ్చని అప్పట్లో అనుమానాలు రేకెత్తాయి. ఈ క్రమంలో జిల్లాలో ఉగ్రవాద కార్యకలాపాలు ఏమైనా ఉన్నాయా, ఎవరైనా వచ్చి వెళ్తున్నారా, ఉగ్రవాదులకు సపోర్టర్స్ ఎవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ జరుగుతోంది. డ్రోన్ క్యామ్‌తో పెద్దఎత్తున వెతుకులాట మొదలుపెట్టారు. రెండు రోజులుగా రేయింబవళ్లు కూడా పూర్తి స్థాయిలో వాహనాలను తనిఖీలు చేస్తున్నారు.

అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించి పంపిస్తున్న పరిస్థితి. ఇక మరోవైపు పెహల్గామ్ ఉగ్రదాడిలో జిల్లాకు చెందిన మధుసూదన్ రావు చనిపోవడంతో జిల్లాలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాద కార్యకలాపాలపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.





## నా బిడ్డకింకా మూడేళ్లే.. ప్లీజ్ నన్ను చంపొద్దు: భరత్‌భూషణ్ ఆఖరి క్షణాలు

పహల్గాం ఉగ్రదాడి ఎన్నో కుటుంబాల్లో ఆనందాన్ని చిదిమేసింది. పసిపిల్లల ముందే కరడుకట్టిన ఉగ్రవాదులు పాశవిక దాడికి తెగబడ్డారు. వేడుకున్నా కనికరించకుండా కుటుంబసభ్యుల ముందే నిర్దాక్షిణ్యంగా తమ వారి ప్రాణాలు తీశారు. తన మూడేళ్ల బిడ్డ భవిష్యత్తు కళ్లముందే కదలాడుతుంటే.. భరత్ భూషణ్ నిస్సహాయంగా ప్రాణాలు కోల్పోయిన తీరు హృదయాలను మెలిపెడుతోంది. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో భరత్‌భూషణ్ ఒకరు. దాడి సమయంలో ఆయన భార్య, మూడేళ్ల కుమారుడితో బైసరన్ బయళ్ల వద్ద సరదాగా గడుపుతున్నారు. అదే తన ఆఖరి క్షణాలు అవుతాయని ఊహించలేకపోయారు. భరత్ భూషణ్ అనూహ్య మరణాన్ని దగ్గరినుంచి చూసిన భార్య సుజాత అంతులేని వేదనకు గురవుతున్నారు. "ఏప్రిల్ 18న మేం వెకేషన్‌కు వెళ్లాం. పహల్గాం మా పర్యటనలో చివరి ప్రాంతం. గుర్రాలపై మేం బైసరన్‌కు వెళ్లాం. అక్కడికి వెళ్లిన తర్వాత కశ్మీరీ కాస్ట్యూమ్స్ ధరించి ఫొటోలు తీసుకున్నాం. మా పిల్లాడితో ఆడుకుంటున్నాం. అప్పుడే ఒక్కసారిగా తుపాకీ శబ్దాలు వినిపించాయి. పక్షులు, అడవి జంతువులను వెళ్లగొట్టేందుకు ఆ శబ్దాలు చేస్తున్నారని తొలుత భావించాం. కానీ రానురాను ఆ సౌండ్ మాకు దగ్గరైంది. అది దాడి అని అర్థమైంది. కానీ మేం దాక్కునేందుకు ప్లేస్ లేకుండా పోయింది. బైసరన్ ఒక పెద్ద మైదానం కదా.. మేం సరిగ్గా మధ్యలో ఉన్నాం. చివరకు టెంట్ల వెనక్కి వెళ్లాం. అవి కూడా మైదానం మధ్యలోనే ఉన్నాయి. మేం అక్కడ దాక్కున్నా.. ఏం జరుగుతుందో మాకు కనిపించింది. అదంతా భయానకంగా అనిపించింది. ప్రతిఒక్కరినీ బయటకు లాగి, వివరాలు కనుక్కొని, కాల్చివేశారు. మా కళ్ల ముందే ఒక వ్యక్తిని తలలో గురిపెట్టి రెండుసార్లు కాల్చారు. మా టెంట్‌కు దగ్గర్లో ఒక ఉగ్రవాది మాటలు నాకు వినిపించాయి. మా పిల్లలు బాధపడుతుంటే.. మీరు సెలవులు ఎంజాయ్ చేస్తారా..? అనడం వినిపించింది. అప్పటికే ప్రాణాలు అరచేతపట్టుకొని మేముంటే.. ఒక ఉగ్రవాది నా భర్త వద్దకు వచ్చాడు. ఏమీ ప్రశ్నించకుండానే కళ్ల ముందే నా భర్తను కాల్చివేశాడు. అప్పటికే నా భర్త అతడిని ఎంతో వేడుకున్నాడు. నాకో చిన్న పిల్లాడు ఉన్నాడు.. దయచేసి వదిలేయండని బతిమాలాడు. కానీ ఆ ఉగ్రవాది కనికరించలేదు" అని ఆమె రోదించిన తీరు చూసి అక్కడున్నవారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ దాడికి బలైన వ్యక్తుల్లో కొత్తగా పెళ్లైన లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్, శుభమ్ ద్వివేది ఉన్నారు. తమ భార్యాపిల్లలతో వచ్చిన ప్రశాంత్ శత్పతి, శైలేష్, అమెరికాలో స్థిరపడిన మరో కుటుంబం ఉంది. ఇలా చెప్పుకుంటూపోతే ప్రతిఒక్కరిదీ కన్నీటి గాథే. వీరికి ఇలాంటి దుస్థితి కల్పించిన ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.




## సైలెంట్‌గా నరాలు తెంచినట్లే: భవిష్యత్తులో పాక్‌కు భరించలేని బాధ..!

జమ్మూకశ్మీర్‌లో పహల్గాం దాడి తర్వాత భారత్ పాక్‌కు ఊహించని దెబ్బకొట్టింది. న్యూదిల్లీ మిలిటరీ చర్యలు తీసుకొంటుందని ఊహించిన పాక్ సైనికాధికారులు సరిహద్దుల్లో తమ వనరులు మోహరించుకొని కూర్చొన్నారు. కానీ, వారి ఊహకు అందని దెబ్బకొట్టింది భారత్. అదే సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం. వాస్తవానికి గతంలో పాక్‌తో యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగినప్పుడు కూడా దయతో భారత్ ఈ ఒప్పందాన్ని రద్దు చేయకుండా కట్టుబడింది. ఎందుకంటే ఆ నదుల జలాలు పొరుగుదేశానికి జీవనాడులు. కానీ, ఈసారి సహనం నశించిపోవడంతో ఈ నిర్ణయం తీసుకొంది. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన నీటి పంపిణీల్లో సింధూ జలాల ఒప్పందం ఒకటి. 1960లో ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో భారత్-పాక్ దీనిని కుదుర్చుకొన్నాయి. ఆరు నదుల నీటిని ఇరుదేశాలు పంచుకొన్నాయి. దీని కింద సింధూ, జీలమ్, చీనాబ్ నదుల నీరు పాకిస్థాన్‌కు దక్కింది. ఇవి కాకుండా బియాస్, సట్లెజ్ జలాలు కూడా వెళుతుంటాయి. ఇక భారత్ ఈ నదుల్లో ప్రవహించే నీటిని పాక్‌కు చేరేలా వాడుకోవాలి. అంటే జలవిద్యుత్ ఉత్పత్తి వంటి వాటికి మాత్రమే వినియోగించాలి. కానీ, పాక్ ఈ నీటి పైనే ఆధారపడింది. దీనిని దృష్టిలో ఉంచుకొనే ఎన్ని సంఘర్షణలు జరిగినా భారత్ దయతో ఈ ఒప్పందం కొనసాగించింది.




## పహల్గామ్ దాడితో తిరుమలలో అలర్ట్

తిరుమల : జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడితో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు ఘాట్‌రోడ్డులో పలు చోట్ల భద్రతా సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను, అందులోని లగేజ్‌లను తనిఖీ చేస్తున్నారు. ఉగ్రముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో సోదాలు ముమ్మరం చేశారు. పహల్గామ్ దాడి నేపథ్యంలో తిరుమలలో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముష్కరులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని కేంద్ర ఇంటలిజెన్స్ హెచ్చరిక చేసిన నేపథ్యంలో తిరుమలకు వస్తున్న భక్తులను అందరినీ కూడా భద్రతా సిబ్బంది తనిఖీ చేస్తోంది. అలిపిరి వద్ద నుంచే భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, భక్తులను కూడా సెర్చ్ చేసిన తర్వాతే తిరుమలకు అనుమతిస్తున్నారు మరోవైపు తిరుమల ఘాట్ రోడ్డు, తిరుమలలో కూడా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పలు చోట్ల సోదాలు చేపడుతున్నారు. భక్తుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ.. అందులో ఏదన్నా అనుమానంగా వస్తువులు కనిపిస్తే భక్తులను విచారించిన తర్వాతే వారిని విడిచిపెడుతున్న పరిస్థితి. అటు తిరుమలలో కూడా గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద కూడా భద్రతను పెంచడంతో పాటు అక్కడ ఆక్టోపస్ సిబ్బందితో పహారా కాసేలా ఏర్పాట్లు చేశారు. పహల్గామ్‌లో జరిగిన దాడి నేపథ్యంలో తిరుమల మొత్తం కూడా హైఅలర్ట్ జారీ చేశారు. తిరుమలకు వచ్చే భక్తులను తనిఖీ చేస్తూ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

**బయటపడ్డ డొల్లతనం..** ఇదిలా ఉండగా.. తిరుమలలో భద్రతలోని డొల్లతనం మరోసారి బట్టబయలైంది. ఓ వైపు కశ్మీర్ ఉగ్రదాడులు నేపథ్యంలో టీటీడీ విజిలెన్స్ తిరుమలలో ఆకస్మికంగా తనిఖీలంటూ హడావుడి చేస్తుండగా.. మరోవైపు అన్యమత దేవుడి బొమ్మ అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని మరీ తిరుమలకు చేరుకుంది.

కారుపై అన్యమత పేర్లు ఉన్నా కూడా భద్రతా సిబ్బంది గుర్తించని పరిస్థితి. దీంతో తిరుమలలో అన్యమత గుర్తులతో కారు యదేచ్ఛగా తిరుగుతోంది. ఈ కారును చూసి శ్రీవారి భక్తులు అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్.. జూన్ 1న తుది పరీక్ష



అమరావతి: పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జూన్ 1న తుది రాతపరీక్ష నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. విశాఖ, కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జూన్ 1న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాత పరీక్ష నిర్వహించనున్నారు. 2023 జనవరిలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షకు 4.59 లక్షల మంది హాజరుకాగా.. మొత్తం 95,208 మంది అర్హత సాధించారు. వీరికి 2024 డిసెంబరులో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 38,910 మంది నెగ్గారు.

వీరందరికీ జూన్ 1న రాత పరీక్ష నిర్వహించనున్నారు. పూర్తి వివరాలు slprb.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెల్లడించింది.

కానుక తెలుగు దినపత్రిక

శుక్రవారం 25 ఏప్రిల్ 2025

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన...ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్

రంపచోడవరం ఏప్రిల్ 24 (కానుక న్యూస్ ఏఎస్ఆర్ జిల్లా ఇన్చార్జి పండు): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలో అధికారిక కార్యక్రమంలో భాగంగా రాజవొమ్మంగి మండలం లో రేవడిపాలెం, మేలిన వారి వీధి, శరభవరం,మారేడుబాక, బలిజ పాడు, పెద్ద రేలంగి పాడు మరియు మద్ది బందల గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు రంపచోడవరం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష విజయభాస్కర్ గారు కుటుంబ పార్టీల శ్రేణులతో భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా మడేరు ఆనకట్ట,



దోనెలపాలెం,ఉర్లాకులపాడు గ్రామాల్లో ఇరిగేషన్ ద్వారా పూడికతీత పనులకు భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి మండల ప్రజలు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్ కేశవ్, శివాజీ, లోతా లక్ష్మణరావు, జి తాతారావు, బి త్రిమూర్తులు, అంకం రవి, రత్నం, మాణిక్యం, సుందరం, అనుదీప్, గంగ, సత్తిబాబు, అధికారులు సచివాలయ సిబ్బంది, పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ ఎంఆర్సి రమణయ్యకు ఘన సత్కారం.

కానుక కందుకూరు రూరల్ ప్రతినిధి ఏప్రిల్ 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం నందు స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా ఘన సత్కారం లభించినది విధులు పట్ల అంకిత తన పని తాను చేసుకుంటూ మండలం నందు 19 గ్రామ పంచాయతీలలో



పారిశుద్ధ్య కార్యక్రమాలు నీటిపారుదల కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తున్నందుకు ఈ ఘనసత్కారం లభించినది అని తెలిపారు మున్ముందు ఇదేవిధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు గ్రామపంచాయతీ నందు మరింత మెరుగుగా బాధ్యతగా చేయుటకు బాధ్యత వహిస్తానని తెలిపారు ఈ కార్యక్రమం నందు మండల ఎంపీపీ ఇంటూరి సుశీల జడ్పిటిసి సభ్యులు తొట్టెంపూడి అనసూయ మండల అభివృద్ధి అధికారి రత్న జ్యోతి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఉలవపాడు పంచాయతీలో దోమల నివారణకు ఫాగింగ్



ఉలవపాడు ఏప్రిల్ 24 కానుక,ఈరోజు ఉలవపాడు పంచాయతీ పరిధిలో దోమల నివారణ చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ మరియు పంచాయతీ వారి ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించడం జరిగింది ఈరోజు నుండి పంచాయితీ మొత్తం అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ మరియు వైద్య ఆరోగ్యశాఖ తరపున అల్తాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

కానుక ఏప్రిల్ 24 కందుకూరు రూరల్ ప్రతినిధిగురువారం కోవూరు గ్రామ సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్



మాధవరావు మాట్లాడుతూ గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం దిశగా పల్లె ప్రగతి దేశానికి ప్రగతి. ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయితీలకు ఒక ప్రత్యేక స్థానం. గ్రామ పంచాయితీ సక్రమ నిర్వహణ దేశానికే ప్రగతి. అభివృద్ధికి సూచిక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ, సచివాలయసిబ్బంది, నాయకులు రమణయ్య, మహీంద్రా,వెంకటేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ



కానుక ఏప్రిల్ 24 గుడ్లూరు ప్రతినిధి ఉమ్మడి ప్రకాశం జిల్లా గుడ్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నేత్రపురి శ్రీరామ సేవక్ అధ్యక్షతన ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. గుడ్లూరు వాస్తవ్యులు భరద్వాజ మహాముని గోత్రస్తులు తంగేళ్ల వెంకట రమణ రాజు (రిటైర్డ్ టీచర్) వెంకట విజయరామరాజు గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆర్థికంగా చేయూతనిస్తూ, మండుటెండను కూడా లెక్కచేయకుండా బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు మరియు గ్రామస్తులకు చల్లనిమజ్జిగ ను అందించారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామ సేవక్ కార్యనిర్వాహకులు మాట్లాడుతూ ముందుగా దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు. మేముచేసే ఈమంచి కార్యక్రమాలు సోషల్ మీడియాద్వారా బాగా వైరల్ అయి దాతలు మరింత ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి ఆర్థికంగా చేయూతనిస్తున్నారని అలాగే తంగెళ్ల వెంకటరమణ రాజుగారు కూడా సోషల్ మీడియాలో ఈ కార్యక్రమాన్ని చూసి వెంటనే స్పందించి తాను కూడా తన వంతు సహాయాన్ని ఈరోజు అందించారు.అలాగే ప్రతిరోజు ఉచిత కూలింగ్ మంచినీటి చలివేంద్రాన్ని కూడా బస్టాండ్ సెంటర్లో ప్రారంభించామని ఈ మంచినీటి సౌకర్యం ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని దాతలు సహకరిస్తే ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా ఇంకా మరెన్నో జరుపుతాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు ఇన్నమూరి. ప్రమీల సుధాకర్ ఎయిర్టెల్ చిన్న, ఇన్నమూరి గరటయ్య ,అలాగే ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి , గొల్ల నాగరాజు, పాదర్తి సుబ్బారావు ఆర్యవైశ్య యూత్ అచ్యుతమణి, పాజెర్ల బ్రహ్మయ్య, వాయుగండ్ల లక్ష్మీనారాయణ, అలాగే ఈనాటి దాత తంగేళ్ల వెంకట రమణ రాజు కుమారుడు %RMP% డాక్టర్ తంగేళ్ల వెంకట విజయ రామరాజు తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు - కందుకూరు నియోజకవర్గ జనసేన:



కానుక ఏప్రిల్ 24 కందుకూరు ప్రతినిధి పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు కొనసాగేలా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు సూచనలు మేరకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు సిబ్బందికి సర్పంచ్ లకు ఎంపిటిసిలు కు జెడ్పీటీసీ లకు కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు. కూటమి అధినేతలు పాలకుల ఆశయాలు లక్ష్యాలు ఉత్తమంగా ఉంటాయి. కూటమి ప్రభుత్వం లో ఉన్నత అధికారుల ఆదేశాలు కూడా ఘనంగా ఉంటాయి. కూటమి ప్రభుత్వం అంటే కూటమి పార్టీల సమ్మేళనం. కూటమి పార్టీల సమిష్టి కృషి మూలంగానే ఆంధ్రప్రదేశ్ లో మంచి ప్రభుత్వం స్థాపనకు నాంది పలికింది. అయితే కందుకూరు నియోజకవర్గంలో ఇంకా అధికారులు ప్రతిపక్ష పార్టీల ముసుగులో ఉన్నారో ఏమో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమాలు వంటి ప్రత్యేక ప్రభుత్వ కార్యక్రమాలకు కూటమి పార్టీలకు ఆహ్వానం ఉండదు. ఆహ్వానం లేకపోయినా పర్వాలేదు కానీ కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఏ అధికారి కూడా రాజకీయ నాయకుల ప్రలోభాలకు లోబడి పనిచేయరాదని మా కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ మనవి. పల్లెలు దేశానికి పట్టు కొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం సర్వ సమగ్రాభివృద్ధి చెందుతుంది. పంచాయతీ వ్యవస్థ ను బలోపేతం చేయాలనే సదుద్దేశంతో స్వాతంత్ర్యం వచ్చిన ఏళ్ళ తరబడిగా ఉన్న మైనర్ మేజర్ పంచాయతీ లకు 100 /- 250 /-రూపాయలు గా ఉన్న స్థితి నుంచి 10000/ - 25000/- పెంచడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైంది. అలాగే పంచాయతీలకు ఆయువు పట్టు వంటి గ్రామ సభలను రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల పైచిలుకు పంచాయతీల్లో ఒకేసారి జరిపి రికార్డు సృష్టించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైంది. అలాగే పంచాయతీల్లో పశు సంపద వృద్ధికి గోకులం షెడ్లు నిర్మాణం నీటి కుంటలు నిర్మాణం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే గత వైకాపా ప్రభుత్వ కాలంలో కంటే అధిక రెట్లు నిర్మాణం జరిగింది. అలాగే రాబోయే కాలంలో భూమి ఉష్ణోగ్రత తగ్గించే విధంగా ప్రస్తుతం మనం దిగుమతి చేసుకుంటున్న కలప దిగుమతులు తగ్గించే విధంగా మనకు అవసరమైన కలప మొక్కలు పెంచే మంచి ఆలోచనలో కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తామని డిప్యూటీ సీఎం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ గారు ఈరోజు గుంటూరు వేదికగా జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభలో సెలవిచ్చారు. అలాగే బ్రిటిష్ కాలం నాటి కూలీ పదం స్థానం లో గౌరవప్రదమైన శ్రామిక వంటి మంచి పదాలు సూచించమని ఉన్నత అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విన్నవించడం అధికారులు పై కూటమి ప్రభుత్వ పెద్దలకు ఉన్న గౌరవ భావం కొసమెరుపు.ఇలాంటి ఉన్నత ఆశయాలకు మనందరం అని పేర్కొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

### - ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు



కానుక ఏప్రిల్ 24 నెల్లూరు ప్రకాశం జిల్లాల బ్యూరో ఇన్చార్జిరాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. భవిష్యత్తులో కోవూరు నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయిలో తొలిర్యాంకు సాధించేలా చూడాలన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యేను కలిసిన విద్యార్థులు.. ఆమె ఆశీసులు అందుకున్నారు. అలాగే ఇందుకూరుపేట మండలంలో 593 మార్కులతో తొలిస్థానం సాధించిన గుడి భార్గవ్ అనే విద్యార్థికి టిడిపి నాయకులు దాసరి విజయ్ తన భార్య జ్ఞాపకార్థం 25 వేల నగదు బహుమతిని ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. అలాగే మండలానికి చెందిన టిడిపి నాయకులు సతీష్.. 591 మార్కులు సాధించిన నేహా ఫర్హాత్ కు సిగమాల పుల్లమ్మ జ్ఞాపకార్థం 10 వేల పురస్కారం ఎమ్మెల్యే చేతులమీదుగా అందించి ప్రోత్సహించారు. ఇక అమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఎమ్మెల్యే చేతుల మీదుగా 586 మార్కులు వచ్చిన నెల్లూరు హారికకు ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జున్ 5 వేల రూపాయలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించి పురస్కారాలు అందించడం గొప్ప విషయమన్నారు. ఇంతబాగా చదువు చెబుతున్నందుకు ఉపాధ్యాయులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించేలా విద్యార్థులను గైడ్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## ఘనంగాజాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

కానుక ఏప్రిల్ 24 ఒంగోలు ప్రతినిధిప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో నేషనల్ లోకల్ గవర్నమెంట్ ఛాంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం – 2025 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (%APTDC%) చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుందన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, స్వయం పాలన ద్వారా అభివృద్ధిని సాధించడమే గ్రామ స్వరాజ్ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా సర్పంచులు నిజమైన మార్గదర్శకులుగా నిలుస్తున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన సర్పంచులను గుర్తించి ఉత్తమ స్థానిక నాయకత్వ సేవ పురస్కారాలు మరియు ప్రశంసా పత్రాలను చైర్మన్ నూకసాని బాలాజీ స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత జిల్లా సర్పంచి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రా చారి, ప్రధాన కార్యదర్శి వసంత , జిల్లా కార్యదర్శి





రాజమ్మ , కార్యవర్గ సభ్యులు రమేష్ ఇతర నాయకులు మరియు జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలపై చర్చ జరగడంతో పాటు, పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక సదస్సు కూడా నిర్వహించబడింది.ఈ సందర్భంగా డా. నూకసాని బాలాజీ గారు పంచాయతీరాజ్ చట్టం ద్వారా సాధించిన విజయాలను గుర్తుచేస్తూ, స్థానిక స్వయం పాలనను సమర్థంగా అమలు చేయాల్సిన అవసరాన్ని తెలిపారు. గ్రామాభివృద్ధి లోకల్ నాయకత్వం ద్వారా సాధ్యమవుతుందని, ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఆన్లైన్ చేయించుకోవాలి ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు

కానుక ఏప్రిల్ 24 లింగసముద్రం ప్రతినిధి లింగసముద్రం మండలంలోని షెడ్యూల్ కులముల వారికి మాత్రమే ఎస్సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన లోన్లు ఆన్లైన్ చేసుకొనుటకు %APOBMMS% వెబ్ సైట్ నందు వారు అప్లై చేసుకొనుటకు 13. 05. 2025 వరకు అవకాశం కల్పించి ఉన్నారు ఈ అవకాశంను ఎస్సీ లబ్ధిదారులు వినియోగించుకోనవల్సిందిగఆన్లైన్ చేయించుకోవాలని సూచించారు నందు అప్లై చేసుకొనుటకు అవకాశము కలదు



వారికి వయోపరిమితి 21 సంవత్సరముల నుంచి 50 సంవత్సరముల లోపు. ఆధార్ కార్డు. కుల ధ్రువీకరణ పత్రం సర్టిఫికేట్ ఆదాయ ధ్రువీకరణ పత్రం ంషన్ కార్డు. ఫోటో ఒకటి .. ఆధార్ నెంబర్ తో లింక్ అయినా ఫోన్ నెంబర్ తో సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద ఆన్లైన్ చేయించుకోవాలని మండల పరిషత్ అధికారి కట్టా శ్రీనివాసరావు సూచించారు

## మహిళలకు స్విమ్మింగ్ అవకాశం కమిషనర్ కే అనూష



కానుక ఏప్రిల్ 24 కందుకూరు అర్బన్ ప్రతినిధి , కందుకూరు పట్టణ పరిధిలోని ఉప్పు చెరువు నందు పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ ఫుల్ నందు ఈనెల 28వ తేదీ నుంచి ప్రతిరోజు ఉదయం 6:30 నుండి 8 గంటల వరకు స్విమ్మింగ్ చేసుకొనుటకు అవకాశం కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కే అనూష తెలిపారు. అదేవిధంగా ఈత నేర్చుకునే ఆసక్తి గల మహిళలకు మాస్టర్ ట్రైని దాసరి లక్ష్మీ దుర్గ చే ట్రైనింగ్ ఇవ్వబడును కావున ఈ సదవకాశాన్ని ఆసక్తిగల మహిళలందరూ మున్సిపల్ కార్యాలయము నందు కానీ స్విమ్మింగ్ పూల్ వద్ద కౌంటర్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె అనూష ఒక ప్రకటనలో తెలిపారు.

## నారా లోకేష్ పర్యవేక్షణతో 10వ తరగతి పరీక్షల్లో 81% ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఒంగోలు నుండి మాలకొండకు పాదయాత్ర చేస్తున్న లోకేష్ యూత్ ఫోర్స్

కానుక ఏప్రిల్ 24 వలేటివారిపాలెం ప్రతినిధి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పర్యవేక్షణలో 10వ తరగతి పరీక్షల్లో 80 ఒక్క శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఒంగోలుకు చెందిన నారా లోకేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ప్రారంభమైన ఒంగోలు నుండి మాలకొండ పుణ్యక్షేత్రానికి ప్రారంభమైన పాదయాత్ర గురువారం మండలానికి చేరుకుంది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణతో నారా



లోకేష్ బాబు సూచనల మేరకు ఉపాధ్యాయుల బోధన ప్రభుత్వం కల్పించిన మౌలిక వస్తువుల ఏర్పాటుతో ఉత్తీర్ణత సాధ్యమైందని కొనియాడారు ఈ విధంగా నారా లోకేష్ బాబు ప్రయత్నాలకు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీర్వాదం లభించాలన్న ఆకాంక్షతో భక్తితో పాదయాత్ర చేస్తున్నామని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు

## గోరంట్ల మాధవ్కు మే 7 వరకు రిమాండ్



టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్పై దాడి కేసులో రిమాండ్లో ఉన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ను పోలీసులు రెండు రోజుల కస్టడీ విచారణకు గుంటూరుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. గోరంట్ల మాధవ్ను నల్లపాడు పోలీస్ స్టేషన్లో 2 రోజులపాటు విచారించారు. నేటితో రెండు రోజులు గడువు పూర్తి కావడంతో మాధవన్ నల్లపాడు పోలీస్ స్టేషన్ నుంచి కోర్టు హాజరు పరచగా ఆయనకు గుంటూరు మొబైల్ కోర్టు మే7 తారీఖు వరకు రిమాండ్ విధించింది.

## పది ఫలితాలలో పదింతల మార్కులు సాధించిన నారాయణ సి ఓ %ఁ% ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు

కానుక ఏప్రిల్ 24 ఒంగోలు ప్రతినిధి
స్థానిక లాయర్ పేట లోని నారాయణ సి ఓ %ఁ% ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ఎస్ ఎస్ సి ఫలితాల్లో 597,595,594,592,591, 590 ,590 వంటి అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు.. 597 మార్కులతో పి. లక్ష్మి సాహితి
595 మార్కులతో యం. రోహి రాయ్
594 మార్కులతో పి. శాన్వి
592 మార్కులతో వి. దాక్షి గణేష్
591 మార్కులతో జి. హాసిని విముద
590 మార్కులతో ఎ. అనీష్ మరియులి పి. యశస్విని లు అత్యుత్తమ



ప్రతిభను కనబరిచారు. అలాగే 590 కి పైగా 7 మంది 585 కి పైగా 12 మంది 580 పైగా 22 మంది 550 పైగా 61 మంది విద్యార్థులు కనీ విని ఎరుగని ఫలితాలు సాధించారు. 545 మార్కులతో అత్యధిక సరాసరి ని మరియు 100% ఉత్తీర్ణతను కూడా సాధించింది. ఈ సందర్భంగా నారాయణ సి ఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్ వలి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో ఎస్ఎస్సి ఫలితాలలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఎన్నడూ ముందంజలోనే ఉంటాయని అందుకు తగిన సహకారాన్ని అందించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నారాయణ స్కూల్స్ ఏజిఎం నర్రావుల పెద్దిరెడ్డి మరియు కోఆర్డినేటర్ దాసరి శ్రీహరి పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు.

## జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం

ఉలవపాడు ఏప్రిల్ 24 కానుక ప్రతినిధి. ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ కళాశాల నందు ఇంగ్లీష్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆంగ్లభాషా దినోత్సవంను విలియం షేక్స్పియర్ పుట్టినరోజుగా కళాశాలలో ఘనంగా ఇంగ్లీష్ లెక్చరర్ డాక్టర్ వి ఎస్ పి కుమార్ నిర్వ హించిరి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షత వహించి ఆంద్ర భాష అవసరము మరియు ఆ భాషకు చేసిన షేక్స్పియర్ గొప్పదనం గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరిం



చారు. ఈ సమావేశంలో డాక్టర్ వి.ఎస్.పి కుమార్ మాట్లాడుతూ షేక్స్పియర్ యొక్క రచన శైలిని వివరించిరి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది పాల్గొనిరి.

## 28 నుండి ఈతకొలను ప్రారంభం



కానుక ఏప్రిల్ 24 కందుకూరు అర్బన్ ప్రతినిధి పట్టణ పరిధిలోని ఉప్పుచేత ప్రాంతంలో గల ఈతకొలను ఈనెల 28 నుండి ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష తెలిపారు ప్రతిరోజు ఉదయం 6:30 నుండి 8:00 వరకు ఈతకొలను ఉంటుందని నాయకులను కలిగిన వారితో ఈత నేర్పబడుతుందని ఆసక్తి కలిగిన వారు సంప్రదించాలని సూచించార

## నూర్-ఎ-ఛష్మీ- షాదీ ముబారక్ హాజరైన మాజీ ఎమ్మెల్యే అన్నా



కానుక ఏప్రిల్ 24 మార్కాపురం ప్రతినిధి మార్కాపురం మున్సిపాలిటీ లోని డ్రైవర్స్ కాలనీ నందు సయ్యద్ షేరావలి తన కూతురు షాదీ ముబారక్ కు హాజరైన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు . షాదీ ముబారక్ లో నూర్-ఎ-ఛష్మీ ని పఠాన్ షారుఖాన్ ను ఆశీర్వదించిన అన్నా వెంకట రాంబాబు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చిల్లంచర్ల బాలమురళీకృష్ణ, మున్సిపాలిటీ కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మాజీ ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి సర్పంచ్ నాద గురుబ్రహ్మం , కాంట్రాక్టర్ కుందూరు శ్రీనివాస్ రెడ్డి , షేక్ నాగూర్, చెన్నయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు వారికి రివార్డులు అవార్డులు ప్రధానోత్సవము



కానుక ప్రతినిధి విశాఖపట్నం 24నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి గారు పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 02 న జరిగిన ఘటన లో తక్షణం స్పందించి బాధితురాలిని చాకచక్యంగా ఆసుపత్రికి తరలించి, సకాలంలో చికిత్స అందజేసిన, బాధితురాలిని కాపాడిన పోలీసులకు ఈ రోజు టెంపుల్ ఆఫ్ లెర్నింగ్, కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రత్యేకముగా సత్కరించి , రివార్డ్ మంజూరు ఆర్డరును స్వయంగా అందజేసిన నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు. పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనలో 112 ద్వారా సమాచారం అందుకున్న కే. భాస్కర రావు, ఎస్.ఐ, ఎస్. విజయ్ కుమార్ హెచ్.సి గార్లు తక్షణం సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకొని పరిస్థితులను గమనించి , అంబులెన్స్ రావడానికి మరింత సమయం అవుతుందని గ్రహించి, తక్షణం సదరు హెచ్.సి ,ఎస్.ఐ లు అక్కడ అందుబాటులో ఉన్న ద్విచక్ర వాహనంపై బాధితురాలిని సకాలంలో ఆసుపత్రికి తరలించి, చికిత్స అందజేసిన బాధితురాలిని రక్షించిన విషయం విధితమే సదరు సంఘటనలో ఉత్తమ విధులు నిర్వహించిన ఇద్దరికి సిపిగారు ప్రత్యేకముగా సత్కరించి , రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగినది. పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో మరో కేసులో కుటుంబ గొడవలు కారణముగా, ఆత్మహత్యచేసుకోవడం కోసం ప్రమాదకర పరిస్థితులలో ఉన్న వివాహిత మహిళను, రక్షించిన కేసులో మరోమారు కే.భాస్కర రావుఎస్.ఐ రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగింది

# జర్నలిస్టులకు ఇచ్చిన భూముల ఆక్రమణకు అండగా ఉన్న ధైర్యం ఎక్కడిది



కానుక ఏప్రిల్ 24 కొండేపి ప్రతినిధి మర్రిపూడి మండలంలోని వేమవరం గ్రామపంచాయతీ పరిధిలోని రామచంద్రపురం రెవిన్యూ విలేజ్ లో సర్వే నెంబర్ 35 లో 40 ఎకరాల భూమిని 2008వ సంవత్సరంలో అప్పటి కొండపి శాసనసభ్యులు పోతుల రామారావు అప్పటి కందుకూరు ఆర్డీవో హయాంలో నాలుగో విడత భూ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వం విలేకరుల కుటుంబాలకు మరియు ఎక్స్ మిలటరీ కుటుంబాలకు కలిపి ఒక్కొక్కరికి 4:00 ఎకరాలు చొప్పున 1%O% మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి ఉన్నారు అందరు పేర్లు ఆన్లైన్ కూడా చేశారు, ఆ కారణంగా కొందరు బ్యాంకుల్లో క్రాప్ లోన్లు కూడా తీసుకొని ఉన్నారు,ఇది ఇలా ఉంటే ఒంగోలుకు చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే ఒక రియల్ మాఫియా బ్రోకర్ వేమవరం గ్రామ రైతుల దగ్గర ఒక్కొక్క ఎకరా 20వేలు నుండి 30 వేల వరకు కొనుగోలు చేశానని అగ్రిమెంట్లు సృష్టించి ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ముఖ్య అధికారుల ద్వారా మండల రెవెన్యూ అధికారులకు ఫోన్లు చేయిస్తూ ఆన్లైన్ చేయమని బెదిరిస్తున్న సంఘటన గురువారం మర్రిపూడి తహసిల్దార్ కార్యాలయం దగ్గర వెంకటేశ్వర రెడ్డి అనే రియల్ బ్రోకర్ తాసిల్దార్ ను కలిసేందుకు ఉండడంతో విషయం తెలుసుకున్న విలేకరులు కొందరు,వేమవరం రైతు మరికొందరు వెంకటేశ్వర్ రెడ్డి పై గొడవకు దిగి ఆందోళన చేశారు

# పేకాట రక్కసి విధ్వంసక ప్రకంపనాలు కుటుంబాల నాశనాన్ని అడ్డుకునే వారే నియోజకవర్గంలో లేరా అని రోదిస్తున్న మహిళా మణులు

**పత్రికలలో కథనాలు వచ్చిన సందర్భంలో మౌనం**

**మరల యదేచ్ఛగా పేకాట శిబిరాలు**

**పేకాట వెసనంతో కుటుంబాలను సర్వనాశనం చేస్తున్న జూద ప్రియులు**

**ఉన్నతాధికారులు దృష్టి సారించండి మహానుభావులారా అని మౌనంగా రోదిస్తున్న మహిళలు పిల్లలు**



కానుక ఏప్రిల్ 24 కందుకూరు ప్రతినిధి( బొమ్మల ధర్మయ్య) ప్రస్తుతం సమాజంలో రోదం వ్యసనంగా మారిన సందర్భంలో ఆ జోద ప్రక్రియలో ప్రముఖమైన పేకాట సమాజంలో కుటుంబాల్లో సృష్టిస్తున్న విధ్వంసక ప్రకంపనలను అడ్డుకునే వారే లేరా మౌనం వహిస్తారా మా కుటుంబాలను నడిరోడ్డున పడవేస్తారా అని పేకాట శిబిరాల వలన సర్వం కోల్పోయిన కుటుంబాలకు చెందిన మహిళలు పిల్లలు కుటుంబ సభ్యులు మౌనంగా రోదిస్తూ సమాజానికి ప్రశ్నలు సంధిస్తున్న చర్యలు లేకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటో ఎవరికి అంతుచిక్కని చిదంబర రహస్యంగా మారింది ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ రాజకీయ పార్టీ అండదండలతో పేకాట శిబిరాలు జోరుగా కొనసాగుతున్నాయని విమర్శలు ప్రజల నుండి వస్తున్నాయి పత్రికల్లో కథనాలు వచ్చిన సందర్భాల్లో రెండు మూడు రోజులు మౌనంగా ఉండి పేకాట శిబిరాలు నిర్వహించే ప్రాంతాలను మార్చటం కందుకూరు నియోజకవర్గం లో ఆనవాయిటగా మారిందనే అభిప్రాయాలు ఉన్నాయి ఇటీవల కాలంలో లింగసముద్రం గుడ్లూరు మండలాల్లో పేకాటలపై పత్రికల్లో కథనాలు వచ్చిన సందర్భంలో ఆదాయానికి అలవాటు పడిన పేకాట శిబిరాలు నిర్వహించే వ్యక్తులు రూటు మార్చారని అభిప్రాయాలు వస్తున్నాయి ఈ నేపథ్యంలో వలేటివారిపాలెం పట్టణంలోని మాలకొండ అడవులు మాల కొండకు సమీపంలో ఉన్న మొగిలిచర్ల ప్రాంతంలోని అడవుల్లో పామూరు మండలంలోని అడవుల్లో పేకాట శిబిరాలు నిత్యం నిర్వహించబడుతున్నాయని లక్షల్లో పేకాట జరుగుతుందనే అభిప్రాయాలు సమాచారం వస్తుంది ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించి పేకాట వ్యసనానికి బానిసలైన తమ భర్తలను తమ ఆస్తులను తమ గౌరవాన్ని పరిరక్షించాలని మానసిక ఆవేదన అనిపిస్తున్న మహిళలు రోదనలు అధికారులకు వినిపించవా అనే అభిప్రాయాలు పేకాటకు బానిసలైన భర్తలు చేస్తున్న కారణాలతో భార్యలు ఆ కుటుంబంలోని వృద్ధులు పిల్లలు అనుభవిస్తున్న నరకయాతనను ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజలే పేకాట శిబిరాలపై కఠిన చర్యలు తీసుకొని ఉక్కు పాదం మోపాలనే అభిప్రాయాలు సమాజంలోని అన్ని వర్గాల నుండి వస్తున్నాయి

# ఉగ్రవాదుల దాడిలో అమరుడైన మధుసూదన్ రావు మృతికి కన్నీటి పర్యంతరమైన కావలి పట్టణం

**భౌతిక దేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రులు**

**ఎమ్మెల్యేలు అన్ని వర్గాల ప్రజలు**

**కుటుంబ సభ్యులను ఓదార్చిన పవన్ కళ్యాణ్**

**మధుసూదన్ రావు మృతి బాధాకరం..... ఉగ్ర మూకలు తగిన తగిన మూల్యం చెల్లించక తప్పదు..**

కానుక ఏప్రిల్ 24 కావలి డివిజన్ ఇంచార్జ్ కాశ్మీర్ లోయలో ఉగ్రవాదుల దాడిలో అమరుడైన కావలి పట్టణంలోని కుమ్మరి వీధికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు అంత్యక్రియలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రులు సత్య కుమార్ ఆనం రామనాథన్ రెడ్డి తో పాటు అన్ని వర్గాల ప్రజలు ఆయన అంతిమ యాత్రలో పాల్గొని కన్నీటి పర్యంత్రమై ఆయనకు ఘన నివాళులు అర్పించారు .... జమ్మూ కాశ్మీర్ ప్రహ్లాగావ్ లో జరిగిన ఉగ్రముక్కల దాడి లో మరణించిన సోమిశెట్టి మధుసూదన్ రావు మృతదేహం గురువారం కావలికి రావడంతో కావలి పట్టణం జనసంద్రంతో కిక్కిరిసి పోయింది... స్థానిక ఎమ్మెల్యే తెగుమటి వెంకట కృష్ణారెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి . రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి పి సత్యకుమార్ లు కావలికి చేరుకుని మధుసూదన్ రావు పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు... ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రకృతి అందాలతో సోబిల్లె జమ్మూ కాశ్మీర్లో ఉగ్రముకలు చేస్తున్న దురాగతాలను వీలైనంతవరకు అతి త్వరలోనే అడ్డుకోవడం జరుగుతుందన్నారు.... 25 మందిని బలి పెట్టుకోవడం ఉగ్రముకుల వెనుక ఉన్న పాకిస్తాన్ కు భారత్ బలమేమిటో త్వరలోనే తెలుస్తుంది




అన్నారు. ఇప్పటికే చుక్కలు చూపిస్తున్నామని సింధు నది జలాల ఒప్పందాన్ని కూడా ప్రధాని నరేంద్ర మోడీ రద్దు చేశారని అన్నారు... ఏది ఏమైనప్పటికీ భారతదేశంలో ఉగ్రవాదుల కట్టడి తప్పదన్నారు.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి. పి సురేందర్ రెడ్డి. భరత్ కుమార్ యాదవ్. కందికట్ల రాజేశ్వరి. జనసేన నాయకులు గురుకుల కిషోర్ నూనె మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్లో పర్యాటకుల పై ఉగ్రవాద దాడి హేయమైన చర్య..

**గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం..**




జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం. సమాజంలో సాటిమనుషుల పట్ల ఇలా అమానుషంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని షేక్.జానీ బేగం అన్నారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ వాసులు చంద్రమౌళి, మధుసూధన్,అలాగే ఇతర ప్రాంతాలకు చెందిన వారి మృతిపట్ల గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం సంతాపం తెలియజేశారు..

### తన స్థలాన్ని ఆక్రమించారంటున్న మాజీ సైనిక ఉద్యోగి

ప్రొద్దుటూరు :ఏప్రిల్ 23(కానుక, తెలుగు దినపత్రిక)రవి కుమార్ అను మాజీ సైనిక ఉద్యోగి ఆళ్లగడ్డ మండలం పడకల గ్రామం నందు నివాసం చేస్తున్నాడు ఇతను ఆర్మీ నందు రిటైర్డ్ అవ్వగా వచ్చిన డబ్బులతో 2021 ఏప్రిల్ నెలలో పొద్దుటూరు మండలం కొత్తపల్లె గ్రామపంచాయతీ నందు 8 సెంట్లు స్థలాన్ని కొన్నాను ఈ స్థలాన్ని కొత్తపల్లి నందు ఉన్న పాలగిరి అనిల్ అనే వ్యక్తి నాకు అమ్మాడు అని



దానికి సంబంధించినటువంటి డాక్యుమెంట్స్ అన్నీ నా దగ్గర ఉన్నాయని మాట్లాడారు. ఇప్పుడు ఆ స్థలాన్ని వేరే వ్యక్తులు తమది అంటున్నారని వాపోయాడు. జిల్లా కలెక్టరు,జిల్లా ఎస్పీ, ఎమ్మార్వో నాకు న్యాయం చేసి నా స్థలం నాకు ఇప్పించవలసినదిగా మీడియా ద్వారా కోరుతున్నాను అని మాట్లాడారు

## మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో భోజనం ఏర్పాటు

కానుక ఏప్రిల్ 24 కందుకూరు పట్టణ ప్రతినిధి ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ(8341221414) కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా గురువారంలి జి.శ్రీధర్, కావ్య కుమార్తె, కుమారులు పూజశ్రీ , కార్తికశ్రీ, నిషాల్‌లి



సహకారంతో కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్న పిల్లలకు రాత్రి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి %ఁ% స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ) సభ్యులు గుర్రం చిన్న అల్లూరయ్య (కోదండ రామాలయం మెంబర్), కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కానుక వార్తకు స్పందన

### కాజల్ గ్రామాన్ని సందర్శించిన వైద్యులు గ్రామంలో వైద్య శిబిరం







కానుక ఏప్రిల్ 23 గుద్దూరు ప్రతినిధి నిరంతరం ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటూ ఆ సమస్యను వెలుగులోకి తీసుకొస్తూ ప్రజలతో మమేకమవుతున్న కానుక దినపత్రిక వార్తకు మరోసారి స్పందన లభించింది మండల పరిధిలోని కాజల్ గ్రామంలో జ్వరాలు విజృంభణ అనే వార్తకు వైద్యాధికారులు స్పందించారు ఈ నేపథ్యంలో బుధవారం ఆ వైద్యాధికారి డాక్టర్ అనూష ప్రియాంక వైద్య బృందం గ్రామాన్ని సందర్శించడంతోపాటు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వ్యాధులు నిర్ధారణ చేసి మందులు పంపిణీ చేశారు అనంతరం విద్యా అధికారులు గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యం మురుగునీటి కాలువల్లో లార్వాలను పరిశీలించి నిర్ధారణ పరీక్షలకు పంపించారా అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రపరుచుకోవాలని నివాస ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు ఈ సందర్భంగా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన కానుక దినపత్రికకు వైద్యాధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## కురిచేడులో వై ఆర్ జెడ్పిహెచ్ స్కూల్ నందు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన డాఎం గొట్టిపాటి లక్ష్మీ

దర్శి ఏప్రిల్ 24 (ఆంధ్రప్రభ)కురిచేడు మండల కేంద్రం లోని %NSP% కాలనీ సమీపంలో ఉన్న వైఆర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల ( కె.జి.బి.వి.) టైప్ – 4, కోటి 94 లక్షల రూపాయల అంచనాలతో నిర్మించ తలపెట్టిన బాలికల వసతి గృహము నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ,టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ వారితో పాటు ఈ కార్యక్రమం లో సర్వశిక్ష ఇంజనీరింగ్ %ఇఞ% రమణయ్య,



%శాఖ%, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు,డా. సునీల్ గారు,కిలారి కొండయ్య, కాళ్ళ వెంకటేశ్వర్లు,నీటిసంఘం అధ్యక్షులు, క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జి లు,మండలంలోని వివిధ హోదాలలో ఉన్న టిడిపి,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంజిఆర్ ఉచిత మెగా డీఎస్సీ కి విశేష స్పందన

పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 24/04/25మహేంద్ర జూనియర్ కళాశాలలో నేటి నుంచి క్లాసులు ప్రారంభం.ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగ యువత కొరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విలువరించడంతో మన పాతపట్నం నియోజకవర్గంలో రాష్ట్ర గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో ఎంజిఆర్ ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ ను పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని మహేంద్ర జూనియర్ కళాశాలలో మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈరోజు




నుంచే క్లాసులను ప్రారంభింపచేశారు 40 రోజులు పాటు సాగే కోచింగ్ లో భాగంగా మొదటి రోజు స్టేట్ ఫ్యాకల్టీ జి.సింహాచలం నాయుడు జీకే %ఇ% కరెంట్ అఫైర్స్ సబ్జెక్టులను బోధించడం జరిగింది ఈ ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ కు విశేష స్పందన లభిస్తుందని మరికొంత మంది డిఎస్సీ అభ్యర్థులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.

## పది ఫలితాల్లో బిందులత మండల సెకండ్



పులివెందుల ఏప్రిల్ 24: బుధవారం విడుదలైన పది తరగతి పరీక్షల ఫలితాల్లో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ.బిందులత మండల సెకండ్ గా నిలిచింది. 579 మార్కులతో తన ప్రతిభను చూపించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మార్కులు సాధించడం పట్ల ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఏ.బిందులత ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుపై శ్రద్ధ కనబరచి ఈసారి పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించింది, తాలుకా స్థాయి హాస్టల్ విద్యార్థుల్లో టాప్ స్థానంలో నిలిచిందని ఎస్సీ బాలికల వసతి గృహం వార్డెన్ నాగేశ్వరమ్మ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని బిందులత ను అభినందించారు.

## ఉగ్ర దారులను ఖండిస్తూ జనసేన మౌన దీక్ష



కానుక ఏప్రిల్ 24 నెల్లూరు ప్రకాశం జిల్లా బ్యూరో ఇంచార్జ్ జమ్ము కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు లోని పార్టీ కార్యాలయం లో జనసేన పార్టీ పక్షాన మృతులకు సంఘీభావంగా మౌన దీక్ష చేపట్టడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ గారు,రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్ హాజరయ్యారు,ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్,కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష,ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి,36వ డివిజన్ అధ్యక్షులు అయినాబత్తిని రాహుల్,9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు,3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 19%ఖు% డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీను,16వ డివిజన్ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, ఉపాధ్యక్షులు కర్రి శ్రీకాంత్,10వ డివిజన్ అధ్యక్షులు తెళ్ళ హరీష్,5వ డివిజన్ అధ్యక్షులు శ్రీ హరి,కార్యక్రమాల కమిటీ సభ్యులు బొందిల మధు,జనసేన నాయకులు కాసాని వాసు, కోట మనోహర్,మొహమ్మద్ యూనిస్,ఆరిగ శివ,షాలు, శ్రీను, సాయి మరియు వీర మహిళ నక్క ప్రమీల తదితరులు పాల్గొన్నారు

## మద్దూరు సచివాలయం పక్కనున్న ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి:- జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్



కానుక ప్రతినిధి పాములపాడు (ఏప్రిల్-24):- పాములపాడు మండలంలోని,మద్దూరు గ్రామ సచివాలయం ప్రక్కనున్న ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ సందర్శిస్తూ నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామంలో దాదాపుగా మూడు సంవత్సరాల నుండి ఎస్సీ కాలనీలో వీధిలైట్లు రోడ్లు త్రాగునీటి సమస్య తీర్చాలని ఎండిఓ ఆఫీస్ ముందర ఎన్నిసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఇంతవరకు ఎస్సీ కాలనీని అధికారులు గాని, గ్రామ సర్పంచ్ గాని సందర్శించిన దాఖలాలు లేవని గ్రామంలో అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తున్న సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ,సచివాలయం ప్రక్కనున్న ఎస్సీ కాలనీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తూ వివక్షతకుగురి చేస్తున్నారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తున్న సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలని పంచాయతీ సెక్రెటరీపై చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఎస్సీ కాలనీలో రోడ్లు ఎస్టిమేషన్ వేసి సిమెంట్ రోడ్లు మంజూరయ్యేలా చేయాలని అలాగే వీధి వీధికి కులాయి కనెక్షన్లు ఇవ్వాలని, వీధిలైట్లు తొందరగా వేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. తొందరగా ఈ విషయాలపై పురోగతి లేకుంటే పంచాయతీ సెక్రెటరీ పై అలాగే గ్రామ సర్పంచ్ పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని ఎస్సీలను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై, మరియు సర్పంచ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా పెట్టిస్తాయని ఆయన హెచ్చరించారు.

## పహల్గామ్ ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్యగా ఖండించిన హిందూ,ముస్లిమ్స్ క్రిస్టియన్,ప్రజా సంఘాల నాయకులు



కానుక ప్రతినిధి పాములపాడు(ఏప్రిల్-24):- మండల కేంద్రమైన పాములపాడులో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, కాంగ్రెస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు అమానుషంగా 28 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా కాల్చి చంపడం హేయమైనా, దుర్మార్గపు చర్య అని ఖండిస్తూ, చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌన పాటవం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబంది. అంకన్న, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ ఎస్ ఆర్.గోపాల్, జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, బీసీ సంఘం మండల నాయకులు జి.సాయి కృష్ణ,జాల రామ్మోహన్, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వేణుగోపాల్, ముస్లిం మైనార్టీ నాయకుడు రుద్రవరం హుస్సేన్ భాష, ఇండియన్ అంబేద్కర్ మిషన్ మండల కార్యదర్శి కే. బాలస్వామి, పాస్టర్ రామదాసు, తదితర ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ నిన్నటి రోజు జమ్మూ %ఇ%కాశ్మీర్ లోని పెహల్గాం ప్రాంతములో అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకల అనాగరిక చర్య అని, ఇది మానవత్వానికి మచ్చతునక అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల హింసాత్మక చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇస్లాం మతములో ఉగ్ర వాదానికి చోటు లేదని, కొందరి ఉన్మాదుల చర్యలవల్ల ఇస్లామ్ మతానికి చెడ్డ పేరు వస్తుంది. కానీ ఇస్లామ్ మతం ఎక్కడ కూడా ఇలాంటి చర్యలను ప్రోత్సహించదని తెలుపుతూ ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో, ఫేక్ యూట్యూబ్ ఛానల్స్ లో, కొన్ని యూస్లలో మతాలను రెచ్చగొట్టే విధంగా ఫేక్ పోస్టులు పెట్టరని ఇది చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. వీళ్ళందరూ కులాలను మతాలను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించే విధంగా ఏ సంఘటన జరిగినా కూడా అమాయకులైన ముస్లిం ల మీద, క్రిస్టియన్ల మీద, పేదల మీద కారకులుగా చూపడం అనేది చాలా బాధాకరమన్నారు. కానీ నిన్న జరిగిన సంఘటనలో మతోన్మాదులకు, ఫేక్ పోస్టులు పెట్టే వారికి చెంపపెట్టుగా ఆ సంఘటన బాధితులు, అక్కడి జమ్మూ కాశ్మీర్ హిందూ ముస్లింలు, అదేవిధంగా దేశవ్యాప్తంగా చాలామంది నిజాలు మాట్లాడి మతసామరస్యానికి పాటుపడడం చాలా సంతోషించే తగిన విషయం అన్నారు. ఈ చనిపోయిన వారిలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు అందరూ ఉన్నారన్నారు. ఎవరైనా సరే వాస్తవాలు తెలుసుకోవాలని, ఫేక్ పోస్టులను పోస్టులు చేయవద్దని, మనమందరము భారతీయులమని గుర్తించుకోవాలన్నారు. ఈ దుర్ఘటనలో జమ్ము కాశ్మీర్ యువకుడు సయ్యద్.ఆదిల్ హుసేన్ షా పర్యటకులను రక్షించడానికి ఉగ్రవాదుల దగ్గర ఉన్న ఏకే -47 రైఫిల్ ను గుంజుకొని కాపాడడానికి ప్రయత్నం చేసి, వారి తూటాలకు బలైన వీరుడికి మనందరి సెల్యూట్ అని అన్నారు.ఉగ్రవాదం,మతోన్మాదం రెండు దేశానికి ప్రమాదకరమని, ఉగ్రవాదులకు,ఉన్మాదులకు మతం ఉండదని మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడిని సృష్టించడమే వీరి లక్ష్యమని ఇటువంటి అరాచక శక్తులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఉగ్రదాడి హేయం ఘోరం దారుణం

రాజంపేట ఏప్రిల్ 24: జమ్మూ కాశ్మీర్ నందు జరిగిన ఉగ్రవాద దాడి యందు 26 మంది నా దేశ పౌరులు ప్రాణాలు కోల్పోవడం దారుణమని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి నాయకులు గుల్జార్ బాషా తెలిపారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేశ సార్వభౌమత్వాన్ని మన ఐక్యతను కుల మతాలకతీతంగా దాయాది దేశానికి తెలిపేలా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నిరసన ప్రదర్శనలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని, రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ సుబలి పిలుపునిచ్చారని తెలిపారు. ఈ ముష్కర దాడిని తీవ్రంగా ఖండించిన రాజంపేట మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షులు గండికోట గుల్జార్ భాష అహ్లాం దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఘనంగా నివాళులర్పించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ ఈ దుఃఖ సమయంలో బాధిత కుటుంబాలకు మనమందరం అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు.

## పూజారి రామమూర్తి శర్మ పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

కానుక ప్రతినిధి జూపాడుబంగ్లా (ఏప్రిల్-24):-జూపాడుబంగ్లా మండలంలోని, తూడిచెర్ల గ్రామంకు చెందిన శ్రీ శంకర మల్లేశ్వరస్వామి ఆలయం ప్రధాన పూజారి వద్దేమాను రామమూర్తి శర్మ అనారోగ్యంతో ఈ రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త.జయసూర్య ఆయన పార్థివ దేహానికి పూలమాల



వేసి, నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, పుల్లన్న యాదవ్, రెడ్డి సుబ్బయ్య, కాశీబోయిన చిన్న సుబ్బయ్య, సంపత్ కుమార్ యాదవ్, శంకర్, వేణుగోపాల్ యాదవ్, మురళి యాదవ్, పెద్దస్వామి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మద్దిలేటి, తదితరులు పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

## హజ్ యాత్రకు వెళ్ళే వారికి టీకాలు

కడప ఏప్రిల్ 24: హజ్ కమిటీ ద్వారా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే వారికి వ్యాధినిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాధాకృష్ణ నగర్, పాత రిమ్స్ నందు 125 మందికి గాను 115 మందికి గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు హజ్ యాత్రికులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగినది, ఇంకా టీకాలు



వేయించుకొని హజ్ యాత్రికులకు మరల 28 వ తేదీ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, డి.ఎల్.ఏ.టి.ఓ. డాక్టర్ రవిబాబు, డాక్టర్ ఉబేదుల్లా, వైద్యాధి కారులు డాక్టర్ సుమధుర, డాక్టర్ రోషన్ జమీర్, డాక్టర్ రియాజ్ అహ్మద్, డాక్టర్ సుభాని, డాక్టర్ సౌమ్య పీడియాట్రిషన్, డాక్టర్ సూర్యప్రకాశ్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్, రాధాకృష్ణ, ముని రెడ్డి, రాఘవేంద్ర, హెల్త్ఎడ్యుకేటర్ మరియకుమారి సూపర్వైజర్ మహబూబ్ బాషా, ఏ.ఎన్.ఎం. లు ఆశాలు పాల్గొన్నారు

## పంచాయతీ రాజ్ దినోత్సవవేడుక

యర్రగుంట్ల:ఏప్రిల్ 24(కానుక, కడప జిల్లా ఇంచార్జ్)ఘనంగా 73వపంచాయతీ రాజ్ దినోత్సవము -2025 ను పురస్కరించుకుని ఈరోజు అనగా తేదీ.24.04.2025 నాడు యర్రగుంట్ల మండల పరిషత్ కార్యాలయము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, యర్రగుంట్ల మండలము వారి ఆధ్వర్యములో మండలములోని ప్రజా



ప్రతినిధులు జెడ్.పి.టిసి మరియు యం.పి.టిసి లను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి పంచాయతీ రాజ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేరిచాము. ఈ కార్యక్రమము నందు విస్తరణ అధికారి(పి.ఆర్ అండ్ ఆర్.డి) మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం 73వ సవరణ ఆంధ్రప్రదేశ్ లో 1993 ఏప్రిల్ 24వ తేది న అమలు అయిందని తెలియచేసారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బిఈడి కాలేజీలపై చర్యలు తీసుకోవాలి. %DYFI

యోగివేమన యూనివర్సిటీ:కడప:ఏప్రిల్ 24 (కానుక, కడప జిల్లా ఇంచార్జ్) జిల్లా లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బిఈడి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. గురువారం యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పద్మ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా లో ఉన్న బీఈడీ కాలేజీలు విరుద్ధంగా నడుస్తున్నాయన్నారు. కాలేజీలో స్టాఫ్ ఉండరని, కనీసం ల్యాబ్ లు కూడా ఉండవని అన్నారు. ఏ కలేజీలో విద్యార్థులు ఉండరని అన్నారు. బయటి రాష్ట్రాల నుండి



అడ్మిషన్లు నిర్వహించుకుంటూ వేల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు అన్నారు. చాలా కాలేజీలు కనీసం తీసిన దాఖలాలు లేవు అన్నారు. ఇప్పటికే యాజమాన్యాలు ఎడ్ సెట్ నోటిఫికేషన్ వచ్చిన వెంటనే పూర్తి కాకముందే ఇప్పటినుండే అక్రమంగా అడ్మిషన్లు బయటి రాష్ట్రాల నుండి చేర్చుకుంటున్నారు అన్నారు.కావున యూనివర్సిటీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న టువంటి బిఈడి కాలేజీలో యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.


# ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు తింటే అందరికీ మంచి పోషక ఆహారం - మంచి ఆరోగ్యం లభిస్తుంది:-ఫణీశ్వర్ రెడ్డి (అగ్రికల్చర్ ఏవో)



కానుక ప్రతినిధి పాములపాడు(ఫిబ్రవరి-24):- పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో శాంతి నిలయం నందు గ్రామ ఉప సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి- ఫణీశ్వర్ రెడ్డి పాల్గొని, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూమితిమీరిన రసాయనాల వినియోగంతో నేల నిర్జీవంగా మారుతోంది. దీంతో వ్యయం పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. సాగు గిట్టుబాటు అవ్వక రైతులు నష్ట పోతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేలకు పునరుజ్జీవం కల్పించి సహజ శక్తిని పెంపొందించేందుకు, తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటల సాగును ప్రోత్సహిస్తుదన్నారు. ఇందులో భాగంగా నవ ధాన్యాలను పంపిణీ చేసి ప్రకృతి సాగు విస్తీర్ణం పెంపునకు రైతు సాధికార సంస్థ, వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో కార్యాచరణ చేయాలి అని వివరించారు. పోషకాలు.. సూక్ష్మజీవులు గురించిభూసారం పెంచేలా ఖరీఫ్ సీజన్లో నవ ధాన్యాల విత్తనాలు వేయించాలనేది లక్ష్యం అన్నారు. రుతుపవనాలు ప్రవేశించక ముందే పొడి వాతావరణంలో వీటిని విత్తాలన్నారు.

అవి పెరిగి పచ్చిరొట్ట ఎరువుల రూపంలో పొలాన్ని సారవంతం చేస్తాయన్నారు. నేలలో సూక్ష్మ జీవుల వృద్ధితో పాటు పోషకాలు తగిన మోతాదులో పెరగడానికి దోహదపడతా యన్నారు. గ్రామాల్లోనీ రైతులు అందరు ప్రకృతి వ్యవసాయ చేయాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు , మంచి గిట్టు బాటు దొరుకుతువుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మల్లికార్జున, వివిఎ సాజిత్, అంగన్వాడీ కార్యకర్త రాధిక, వెలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చక్రవర్తి నాయక్, పుష్పలత, గ్రామ పెద్దలు హాజరు కావడం జరిగింది.

# కందుకూరి పురస్కార గ్రహీత 'మూల'కు సత్కారం



కడప ఏప్రిల్ 24: సాహిత్య రంగంలో, నాటక రంగంలో బహుముఖ ప్రతిభను కనబరుస్తున్న ఆచార్య మూల మల్లికార్జున రెడ్డికీ ప్రొద్దుటూరు చదువుల సాహిత్య కళావేదిక వారు 'నటభూషణ బిరుదు" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టీవీ %ఆ% నాటక రంగ అభివృద్ధి సంస్థ వారు తెలుగు నాటక రంగ దినోత్సవ సందర్భంగా కందుకూరి పురస్కారాన్ని అందజేయడం అభినందనీయమని కడప నగరంలోని మోచంపేట సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ యస్.లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం కడప సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మల్లికార్జున రెడ్డిని ఘనంగా సత్కరించారు. స్కూలు కరస్పాండెంట్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి గత 20 సంవత్సరాలుగా మాకు పరిచయమని, మొదటినుండి ఏ పనినైనా నిబద్ధతతో చేయడం ఆయనకు అలవాటని, అనేక పర్యాయాలు మా పాఠశాలకు ఆయనను ఆహ్వానించామని, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ఎన్నో అంశాలను విద్యార్థులకు బోధిస్తున్నారని, రాయలసీమ సాహిత్య రంగానికి, నాటక రంగానికి ఆయన చేస్తున్న కృషి అమూల్యమని, ఇలాంటి అవార్డులు ఆయనకు ఎన్ని వచ్చినా తక్కువేనని అన్నారు. కవిగా, రచయితగా, నాటక కర్తగా, నటునిగా, నాటక దర్శకుని గా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని, యోగి వేమన విశ్వవిద్యాలయంలో నాటక విభాగానికి ఆయన చేసిన కృషివల్లే ఈరోజు జిల్లాలో ఎంతో మంది రంగస్థల కళాకారులుగా తమ ప్రతిభను చాటుకుంటున్నారని, విశ్వవిద్యాలయంలో కూచిపూడి, కర్ణాటక సంగీతం, కీబోర్డు కోర్సులు రావడానికి 'మూలే 'మూల కారణమని అన్నారు. సత్కార గ్రహీత మల్లికార్జున రెడ్డి స్పందిస్తూ స్కూలు యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూలు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




కడప ఏప్రిల్ 24: జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో మినీ స్విట్జర్లాండ్ గా పిలిచే పహల్గాన్ ప్రాంతంలో పాకిస్తానీ ప్రోద్బలంతో ఉగ్రవాదులు నిర్వహించిన మారణకాండ యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని కడప ఎమ్మెల్యే మాధవి తెలిపారు. కడప నగరంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో కడప నగరంలోని అన్నీ వర్గాల ప్రజలు పాల్గొని అమరులైన వారికి నివాళులు అర్పించారు. కొన్ని సంవత్సరాలుగా జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ అక్కడ ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతూ పర్యాటకులను అత్యధికంగా ఆకర్షిస్తున్న తరుణంలో దేశంలో ఒక విచ్ఛిన్న వాతావరణ సృష్టించి ప్రపంచ పర్యాటక రంగంలో భారతదేశంపై ఒక చెడు అభిప్రాయాన్ని నెలకొల్పాలన్న దురుద్దేశంతో ఈ ఉగ్రవాదులు చేసిన చర్యను ఖండిస్తూ కడప నగరంలో పహల్గాం ఉగ్రవాధ మూకల దాడిలో అమరులైన సామాన్య ప్రజలకు నివాళి అర్పించారు. ప్రశాంతంగా ఉన్న దేశంలో అలజడులు సృష్టించాలని చేసిన ఈ దుష్చర్య పై ప్రజలందరూ ముక్తకంఠంతో భారత ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని దానికి దేశ ప్రజలందరూ ఒకే తాటిపై నిల్చుని ప్రభుత్వానికి తోడ్పాటు అందించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ ర్యాలీ ద్వారా తెలియజేశారు. కడప నగరం 40డివిజన్లో జరిగిన ఈ సంఘీభావ ర్యాలీలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెక్సస్ గ్లోబల్ సర్వీసెస్ ఆధ్వర్యంలోఎమ్ యస్ ఎమ్ ఈ,ఫాస్టాగ్ పై అవగహన సదస్సు:సిఈఓ.అల్లూరి సంపత్ కుమార్



కడప :ఏప్రిల్ 23(కానుక, కడప జిల్లా ఇంచార్జ్)ఈ రోజు కడప జిల్లా నెక్సస్ గ్లోబల్ సర్వీసెస్ ఆఫీస్ నందు సీఈఓ. అల్లూరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా సంస్థల వ్యాపారస్తులకు కడపలోని వివిధ బ్యాంక్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలోబ్యాంకు అధికారులు వ్యాపారస్తులకు పలు విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది వ్యాపారస్తులు తమ వ్యాపారాలకు కావలసినటువంటి బ్యాంకు రుణాలు ఏ విధంగా తీసుకోవాలి ఏ విధంగా తమ వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలి అనే విషయాలు తెలియజేశారు. తరువాత ఆహారానికి సంబంధించినటువంటి వ్యాపారస్తులకు కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులతో ఒక ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నందు ఫుడ్ కు సంబంధించినటువంటి హొటల్స్,బేకరీ వంటి వ్యాపారస్తులకు పలు విలువైన సూచనలు, సలహాలు అందించి వ్యాపారస్తులకు తమ వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి కావలసినటువంటి సర్టిఫికెట్స్ ఫుడ్ లైసెన్సు,లేబర్ సర్టిఫికెట్ వంటివి కలిగి ఉండాలని ఫుడ్ లైసెన్స్ లేని వారికి పది లక్షలు వరకు జరిమానా విధించబడును అని తెలియచేసారు ఫుడ్ వ్యాపారస్తులు నాణ్యతలుఏ విధంగా పాటించాలి, ఏ విధంగా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి అనే విషయాలను తెలియజేశారు ట్రైనింగ్ అనంతరం వ్యాపారస్తులకు పరీక్ష నిర్వహించి ఉతీర్ణులు అయినవారికి సర్టిఫికెట్లు అందజేశారు ఈ సర్టిఫికెట్ ద్వారా ఫుడ్ కు సంబంధించినటువంటి వ్యాపారాలు భారతదేశంలో ఎక్కడైనా చేసుకోవచ్చని తెలియజేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించినటువంటి నెక్సస్ గ్లోబల్ సర్వీసెస్ సీఈఓ అల్లూరి సంపత్ కుమార్ ను అక్కడికి వచ్చినటువంటి వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు

# గిరిజన ఉత్పత్తులను పరిశీలించి,కొనుగోలు చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 24/04/25గిరిజనులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు చేపడతాం. హిరమండలం మండలం,మర్రి గూడ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవింద రావు ఉదయం ప్రజలు నుంచి వినతులు స్వీకరిస్తున్న సందర్భంగా అటుగా గిరిజనులు పండిస్తున్న పంటలను ఆటోతో తీసుకుని వెళుతుండగా గిరిపుత్రులు పండిస్తున్న ఉత్పత్తులను పరిశీలించి,గిట్టుబాటు ధరలపై ఆరా తీశారు అలాగే మొత్తం పంటను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే గిట్టుబాటు ధరలు వచ్చేందుకు గానూ వారంతపు సంతను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు.



# ఎంఎస్ఎంఈ ల సాధికారత తోనే రాష్ట్ర సాధికారిక సాధ్యం

**రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్ %ఆ% రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



కడప, ఏప్రిల్ 24 : సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ల సాధికారతతోనే రాష్ట్ర సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్ %ఆ% రిలేషన్స్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో జిల్లాలో ఎంఎస్ఎంఈ, సెర్ప్ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్ లు, కడప, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు ఆర్. మాధవి రెడ్డి, సీ.ఆదినారాయణ రెడ్డి, జేసి అదితిసింగ్ లతో కలిసి రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్ %ఆ% రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో పారిశ్రామిక రంగం వైపు అవగాహన పెంచడం, పెట్టుబడి సాయం అందిస్తోంద న్నారు. దేశంలో 10 లక్షల నుండి 120 కోట్ల పెట్టుబడితో నిర్వహించే ప్రతి పరిశ్రమను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల క్రింద చేర్చడం జగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే భారీ పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈ ల పురోభివృద్ధి కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పరిశ్రమలలో ఒక భాగంగా ఉన్న ఎంఎస్ఎంఈ విభాగాన్ని ఒక ప్రత్యేక పారిశ్రామిక రంగంగా ఒక పాలసీని తీసుకురావడం, అందుకు సంబంధించి "ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ, డిఆర్డీఏలో ఎంఎస్ఎంఈ ల నిర్వహణ, కార్యాచరణపై వివిధ అంశాలపై జిల్లా అధికారులతో రాష్ట్ర మంత్రి సమీక్షించారు. అంతకు ముందు కొప్పర్తి లోని 540 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో నిర్మించిన యూనిట్లను రాష్ట్ర మంత్రి పరిశీలించారు. ఈఎంసి క్లస్టర్ లోని అన్ని ప్రాంతాల్లో కలియతిరిగి అక్కడ జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే అధునాతన సదుపాయాలతో నిర్మితమైన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ ను పరిశీలించి అక్కడ వాతావరణం, జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కులో మౌలిక సదుపాయాలు, అన్ని రకాల వనరులను, అక్కడి నిర్వహణ యూనిట్లను, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలను ఏపి ఐఐసి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను వారు యజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ.. ఇక్కడ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, సదుపాయలకు సంబంధించి ఎలాంటి అవసరాలు వున్నా ప్రభుత్వానికి తెలియజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రియల్ జీఎం చంద్ బాషా, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, డిపిఎంలు, ఏ.పి.డి.లు, మెప్మా సి.ఎం.ఎం.లు, సెర్ప్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు, పలువు రు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం మండల పరిషత్ అభివృద్ధి కార్యక్రమంలో



పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 24/04/25దేశాభివృద్ధి లో గ్రామ పంచాయతీల పాత్ర ముఖ్యమైనదని మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి దొర సావిత్రమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు మాట్లాడుతూ పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలని ,వాటిని అభివృద్ధి చేయడం వల్లే దేశ అభివృద్ధి సాధ్య పడుతుందని పిలుపునిచ్చారు. మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయతీలను ఎంపిక చేసి వాటిని గౌరవించాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మాట్లాడుతూ పల్లెల్లో పారిశు ధ్యం, నీటి సౌకర్యం బాగుంటే ఆ గ్రామాలు అభివృద్ధి బాటలో ఉ ంటాయని చెప్పారు .విశ్రాంతి ఎంపీడీవో చిరంజీవి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ పుట్టుక గురించి , విధుల గురించి వివరంగా వివరించారు . ఈ సందర్భంగా పలువురు సర్పంచులు ,ఎంపీటీసీలు తమ అభిప్రాయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయతీల సర్పంచులను ,ఎంపీటీసీలను విశ్రాంత ఎంపీడీవో చిరంజీవి మరియు ఎంపీడీవో సిబ్బంది అరుణ్ ను ఘనంగా సత్కరించారు . కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు, ఎంపీడీవో చంద్రకు మారి ,ఏవో తిరుపతి పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట్రావు, విశ్రాంత ఎంపీడీవో చిరంజీవి మరియు మండలంలో ఉన్న అందరూ సర్పంచులు ఎంపీటీసీలు మరియు మండల పరిషత్ సిబ్బంది మిశ్రో ,అరుణ్ సచివాలయ సెక్రటరీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వేదవతి నదికి నిధులు కేటాయించాలి ఆలూరు లో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా వేదవతి సాధన సమితి ఆధ్వర్యంలో ఆదినారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది



కానుక ప్రతినిధి ఈ కార్యక్రమంలో వేదవతి భూములకు నిర్వాసితులకు నష్టపరిహారం కల్పించాలి వేదవతి చేపట్టడానికి 5000 కోట్లు కావలసి ఉండగా 2000 కోట్ల మాత్రమే విడుదల చేసినారని కానీ ఇప్పటివరకు వేదవతి నిర్మాణం పూర్తికాలేదు అది పూర్తయితే ఇక్కడ ఆదోని అయితేనేమి ఆలూరు అయితేనేమి రెండు నియోజకవర్గాలు పంటలు పండి సస్యశ్యామలంగా ఉంటాయి తాగునీరు సాగునీరు సమృద్ధిగా ఉంటే ప్రజలు రైతులు కూలీలు వలస పోరు నీళ్లు ఉంటే కంపెనీలు కూడా వస్తాయి కార్మికులకు పని దొరుకుతుంది దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చి ఏదో ఒకటి నిర్మాణాలు పూర్తి చేయాలని వేదవతి సాధన సమితి ద్వారా డిమాండ్ చేస్తున్నాను ఈ కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రసాద్ ఐ ఎఫ్ టి యు నాయకుడు శంకరప్ప రైతు కూలి సంఘం నాయకుడు సవరప్ప మణి మల్లికార్జున పాల్గొనడం జరిగింది ముఖ్య అతిథులుగా దశరథరామిరెడ్డి పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రైతులు రైతు కూలీలు పాల్గొని ఆలూరు తాసిల్దార్ గారికి మెమోరండంసమర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనపరిచిన ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు



యర్రగుంట్ల:ఏప్రిల్ 23(కానుక, కడప జిల్లా ఇంచార్జ్)కడప జిల్లా యర్రగుంట్లమండల స్థాయిలోమొదటి మరియు రెండవ ర్యాంకులను సాధించిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులను ఎస్. సనా (586/600), ఎస్. షకీరా లను(570/600) యర్రగుంట్ల మండల విద్యాశాఖాధికారి శివప్రసాదు అభినందించారు. సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు స్వీటులు అందించి శు భాకాంక్షలు తెలియజేశారు, విద్యార్థినుల యొక్క తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కృషికి, పట్టుదలకు, ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందించడం వలన విద్యార్థులు మంచి ఫలతాలను అందుకున్నారని, ఇటువంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఈ సంవత్సరం పదవ తరగతికి రాబోయే విద్యార్థులు మరింతగా మంచి ఫలితాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంవత్సరం మంచి ఫలితాలను సాధించిన విద్యార్థినులను మరియొకసారి అభినందిస్తూ భవిష్యత్తులో మరింతగా మంచి చదువు చదివి తద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఊరికి గర్వకారణంగా ఉండే పౌరులుగా ఎదగాలని ఆయన తెలియజేశారు.

# ఉగ్రవాద దాడులను నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కానుక ఏప్రిల్ 24 కొండెపి జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామా దగ్గర ఉగ్రవాదులు అతి కిరాతంగా భారతీయులను 28 మందిని బలితీసుకున్న సందర్భంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించి, తొలి రోజు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ కార్యాలయాల వద్ద జనసేన పార్టీ జెండా అవనతం రెండవ రోజు కొవ్వత్తులతో ర్యాలీ, మూడవ రోజు, మానవహారం చెయ్యమనగా అందుకు అనుగుణంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కొండేపి. నియోజకవర్గంలో జరుగుమల్లి మండలంలోని మండల కార్యాలయం జరుగుమల్లిలో కొండెపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ గారు మరియు జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడ శశిభూషణ్ గారి ఆధ్వర్యంలో ఊళ్లేరమ్మతల్లి గుడి వద్ద నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేసి చనిపోయిన వారికి మరియు వారి కుటుంబ సభ్యులకి సంఘభావం తెలపటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్సులు కసుకుర్తి మహర్షి, తోట మధుసూదన్, తోట సుధీర్ నాయుడు, ములక రవి, మెడిద ప్రశాంత్, గుడిపూడి నాని, జనసైనికులు మెడికొండలు లెనిన్ బాబు, కసుకుర్తి సుకుమార్, కసుకుర్తి రవితేజ, కసుకుర్తి అజయ్, స్వర్ణ అభినష్, మిడశల. శివ, దారం పవన్ కుమార్ పాల్గొన్నారు.

## పల్లె నిద్ర కార్యక్రమంలో రెండవ రోజు మర్రిగూడ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఎంజీఆర్..

పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 24/04/25రెండవ రోజు ఉదయాన్నే కాల కృత్యాలు తీర్చుకొని గ్రామస్తులతో వీధి వీధిన తిరుగుతూ సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు.గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ గ్రామ సమస్యలను తెలుసుకున్న శాసనసభ్యులు.వీధులలో మురికి కాలువాలను, సీసీ రోడ్డులను, నీటి బావులను పరిశీలించిన ఎమ్మెల్యే.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పల్లె వెలుగు -స్వర్ణ గ్రామం పథకంలో భాగంగా గ్రామాభివృద్ధిని ప్రోత్సహించే దిశగా పల్లె నిద్ర కార్యక్రమం






పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం మర్రిగూడ గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా రెండువరోజు మర్రిగూడ గ్రామంలో ఉదయం పర్యటించి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అందరు సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు,అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మచిలీపట్నం పరిధిలోని కానూరు గ్రామ సచివాలయం నందు పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్) గోపు సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది.సదరు గ్రామ సభ నందు సత్యనారాయణ గారు మాట్లాడుతూ 1992లో భారత రాజ్యాంగం 73వ చట్ట సవరణ జరిగిందని . ఈ సవరణ ద్వారా గ్రామ, జిల్లా స్థాయిలలో గ్రామ పంచాయతీల ద్వారా పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పడిందని. ఆ సవరణ 1993, ఏప్రిల్ 24 నుండి అమలులోకి వచ్చిందని .భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2010, ఏప్రిల్ 24న తొలిసారిగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ప్రారంభించారని అయన అన్నారు. అలాగే సదరు గ్రామ సభ నందు సముద్ర మత్స్య వేట నిషేధ భృతి సంబంధించి కానూరు పంచాయితీ నందు 434 మందికి వచ్చే 26 వ తేదీన మనిషికి 20 వెల రూపాయిలు వారి అకౌంట్ నందు జమవుతాయని అన్నారు. సదరు గ్రామ సభ నందు జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు , బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ , చెక్క ఏడుకొండలు ,జొన్నల వెంకటేశ్వర రావు , గణపబత్తుల సత్యనారాయణ, బుక్ కీపర్లు , శ్రీదేవి , ఆశ వర్కర్స్ , అంగన్వాడీ కార్యకర్తలు , సచివాలయ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కొరకు అప్లై చేసుకోండి - ఎంపిడిఓ

నంద్యాల జిల్లా (కానుక ప్రతినిధి) ఏప్రిల్ 24 : రాష్ట్ర ప్రభుత్వం వారు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని బండి ఆత్మకూరు ఎంపీడీవో దస్తగిరి తెలిపారు. వారు మాట్లాడుతూ .. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు కు సంబంధించిన దరఖాస్తులు ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ నందు మే నెల 10 వ తేది లోపు అప్లై చేసుకోవాలని తెలిపారు. ఈ నమోదును దగ్గరలోని సచివాలయాల్లో గాని, మీసేవ కేంద్రాల్లో గాని, కంప్యూటర్ సెంటర్లలో అప్లై చేసుకోవచ్చునని తెలిపారు. బండి ఆత్మకూరు మండలంలో 15 మంది లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సంత



జూటూరు ఏపీజీబీ బ్యాంక్ ద్వారా ముగ్గురికి, బండి ఆత్మకూరు సెంట్రల్ బ్యాంక్ ద్వారా ముగ్గురికి, అయ్యవారి కోడూరు గ్రామం స్టేట్ బ్యాంక్ ద్వారా ముగ్గురికి, కొత్తపల్లి ఎస్బిఐ ద్వారా ఇద్దరికీ, బండి ఆత్మకూరు యూనియన్ బ్యాంక్ ద్వారా ఇద్దరికీ, సంత జుటూరు యూనియన్ బ్యాంక్ ద్వారా ఇద్దరికీ, మొత్తం 15 మంది లబ్ధిదారులకు సబ్సిడఅందజేయడం రుణాలు మంజూరు చేయడానికి టార్గెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు చెప్పులు పంపిణీ

కానుక ఏప్రిల్ 24 కందుకూరు అర్బన్ ప్రతినిధి చేయి చేయి కలుపుదాం పేదవారి అవసరాలను తీర్చుదాం అనే నినాదంతో.శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ (8341221414) కందుకూరు వారి ఆధ్వర్యంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మరియు దాతలు సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే కొంత మంది నిరాశ్రయులకు,యాచకులకు ఈ వేసవి కాలం సందర్భంగా చెప్పులు,మజ్జిగ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు(ఎల్. ఐ.సి %ఙ% స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్),గుర్రం చిన్న అల్లూరయ్య (శ్రీహర్ష ఫ్యాషన్స్) పాల్గొన్నారు.

# దివ్యాంగులను వేధిస్తున్న వేటపాలెం ఎంపిడిఓ.. దివ్యాంగుల ఆరోపణలు



కానుక ఏప్రిల్ 24 ఒంగోలు ప్రతినిధి పెన్షన్ చెల్లింపులో భాగంగా దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లను రాష్ట్ర ప్రభుత్వం వెరిఫికేషన్ చేయిస్తుంది.ఇందులో భాగంగా వేటపాలెంమండలంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ విషయమై దివ్యాంగులను ఎంపీడీవో రాజేష్ బాబు వేధిస్తున్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిమిత్తం వారం రోజులు ముందుగా నోటీసు ద్వారా పెన్షన్ దారులకు సమాచారం రాతపూర్వకంగా తెలియజేయాలి. కానీ ఈయన ఒక గంట ముందుగా సమాచారం ఇచ్చి హాజరుకావాలని చెప్తున్నారు. శారీరక మానసిక వికలాంగులతో పాటు అందులు బదిరులు ఒక గంట ముందుగా నిర్దేశ వైద్యశాలకు ఎలా వెళ్లాలో ఆయనకే తెలియాలి. 2016 వికలాంగుల చట్టం ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన అధికారి దివ్యాంగుల మనోభావాలు దెబ్బతీస్తూ అప్పటికప్పుడు సమాచారం ఇచ్చి హాజరు కావాలని కోరడం దివ్యాంగుల చట్టాన్నిఅవమానపరిచినట్టేనని మదర్ తెరిసా దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు సయ్యద్ అమీర్ అంజా తెలిపారు ఈ మేరకు ప్రకాశం జిల్లా డిప్యూటీ జడ్పీ సీఈవో వి బాలమ్మ గారిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఫోన్ ద్వారా సమాచారం తెలియజేసి వైద్య పరీక్షల పరిశీలనకు చీరాల ఏరియా వైద్యశాలకు రమ్మని లబ్ధిదారులను హుకుం జారీ చేస్తున్నారు. అదేవిధంగా అప్పటికప్పుడు కార్యాలయానికి వచ్చి నోటీసులు తీసుకెళ్లమని కనపడని వినపడని నడవలేని మాట్లాడలేని దివ్యాంగులను ఆదేశిస్తూ వారి మనోభావాలను దెబ్బతీస్తున్నాడని అమీర్ ఆరోపించారు కొన్ని కొన్ని సచివాలయాలు అయితే అసలు సమాచారమే ఇవ్వడం లేదని చెప్తున్నారు. ఇందులో భాగంగానే కార్పొరేషన్ రుణాల సందర్భంగా నిబంధన అతిక్రమించి దివ్యాంగులు అన్యాయం చేశారని ఎంపీడీపై ధ్వజమెత్తారు.ఉన్నతాధికారులు నిజా నిజాలు పరిశీలించి దివ్యాంగులను ఇబ్బంది పెడుతున్న ఎంపీడీవో రాజేష్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని అమీర్తోపాటు దివ్యంగ సంఘ నాయకులు రసూల్ బాణావతి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టండి

### - కమిషనర్ వై.ఓ నందన్



కానుక ఏప్రిల్ 24 నెల్లూరు స్టాఫ్ రిపోర్టర్ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 2 వ డివిజన్ సిరి గార్డెన్, నరుకూరు సెంటర్, గుడిపల్లిపాడు, బృందావనం గార్డెన్స్ తదితర ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజను వ్యాప్తంగా ప్రధాన డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ఖాళీ స్థలాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయాలని, ఖాళీ స్థలాల పన్నులను తప్పనిసరిగా వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. భవన నిర్మాణ సామాగ్రి రోడ్లను ఆక్రమించకుండా వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. భవన నిర్మాణ సామాగ్రి వీధులకు అంతరాయం కల్పిస్తూ ఉంటే వారి నుంచి జరిమానా వసూలు చేయాలని సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతుల ప్రకారం మాత్రమే కట్టుబడి జరిగేలా పర్యవేక్షించాలని అనుమతులు లేని అదనపు నిర్మాణాలు జరుగుతుంటే, ఆయా నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రామ్ మోహన్, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తమ ఉనికిని చాటుకునేందుకే ఉగ్రవాదులు మేకపోతు గాంభీర్యం చూపారు...మన సైనిక దళాలని ఎదుర్కొనే సత్తా వారికి లేదు....

### పర్యాటకులను కాపాడేందుకు హుస్సేన్ అనే ముస్లిం పోరాడి ప్రాణాలు విడిచారు...ఇది భారతదేశపు స్ఫూర్తి ఉగ్రవాదుల వలలో పడే వారు లేరు...కిషోర్ గునుకుల-జనసేన




కానుక ఏప్రిల్ 23 నెల్లూరు స్టాఫ్ రిపోర్టర్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం మూడు దినాలను సంతాప దినాలుగా ప్రకటించి జనసేన పార్టీ నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ గారి ఆధ్వర్యం లో ఈ రోజు నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ వద్ద క్యాండిల్ ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మత విధ్వంసాలను రెచ్చగొట్టేందుకు మారణ హోమం సృష్టించిన ఉగ్రవాదుల చేతిలో మరణించిన భారతీయుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం.. ఈ పరిస్థితిని ఎదుర్కొనే ధైర్యాన్ని వారికి భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము...మేకపోతు గాంభీర్యం చూపించేందుకే ఉగ్రవాదులు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారు.ఈ దాడులు కేవలం వారి ఉనికిని చాటుకోవడానికే వారికి నిజంగా దమ్ముంటే మన భారత సైనికులను ఎదుర్కొని చూపాలి.జరిగిన మారణ హోమంలో హుస్సేన్ అనే ముస్లిం యువకుడు ప్రాణాలకు తెగించి పర్యాటకులను కాపాడే ప్రయత్నంలో అశువులు బాశాడు ఇది భారతదేశం యొక్క గొప్పతనం...భారతీయులందరూ విద్వేషాలకు పోకుండా ఐక్యతను చాటి భారత దేశ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలి.ఇప్పటికే ప్రధాన నరేంద్ర మోడీ నేతృత్వంలో సైనిక దళాలు అప్రమత్తమయ్యాయి. ఈ మూడు రోజుల సంతాప దినాలలో భారతీయులంతా పాటించి జాతి సమైక్యతను చాటి చెప్పాలని తెలిపారు... ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు కిషోర్ గునుకుల,నూనె మల్లికార్జున యాదవ్, సుందర్ రామిరెడ్డి, జమీర్, కృష్ణారెడ్డి, రవి, పావుజన్ చంద్రశేఖర్, సుధా మాధవ్, గుర్రం కిషోర్, ప్రసాద్ యాదవ్, సురేష్, పేనేటి శ్రీకాంత్, అలేఖ,కాకు మురళి షఫీ, నాగేంద్రబాలు, యాసీన్,నరహరి, మనోజ్, పవన్, వెంకట్, ఆబిద్,వెంకీ, పోలయ్య, మౌనేష్, వీర మహిళలు శాంతికళ, కస్తూరి, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు

# పేదల ఆకలి తీర్చటం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశయం

### దాతల సహకారం మరువలేనిది

### బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి డిగ్రీ లెక్చరర్ పంట శివమల్లారెడ్డి అన్నారు

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంట నందు దుగ్గా రాజశేఖర్ రెడ్డి వారి స్నేహితుల ఆర్థిక సహకారంతో బుధవారం భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి డిగ్రీ లెక్చరర్ పంట శివమల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ప్లాస్టిక్ రహిత భోజనం ఏర్పాటు చేయడం పేదల ఆకలి తీర్చడం చాలా గొప్ప విషయం అన్నారు కాశి నాయన జీవించిన కాలంలో పురాతన దేవాలయాలు అభివృద్ధి చేస్తూ అక్కడ భోజనాలు ఏర్పాటు చేసే వారన్నారు అదే పరంపరలో ప్రస్తుతం కూడా కాశినాయన ఆశ్రమం దగ్గర నిరంతరం ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు ప్రతి ప్రతి బుధవారం భోజనానికి ఆర్థిక సాయం అందిస్తున్న దాతలకు, భోజనం ఏర్పాటు కోసం కృషి చేస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకుని మరియు కమిటీ వారిని అభినందించారు. దాతలు అధిక సంఖ్యలో ఆర్థిక సాయం అందించి పేదల ఆకలి తీర్చటం మహాభాగ్యం అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు, వేమారెడ్డి తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి, తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ వైజా రమణమ్మ, బైరెడ్డి బాలిరెడ్డి,ఎన్ టి వి విలేకరి కాశిరెడ్డి,రాచర్ల సూర్య విలేకరి గిద్దలూరు కాశయ్య, రాచర్ల విశాలాంధ్ర విలేఖరి కాకి అంకయ్య, ఈదుల వెంకట్రాంరెడ్డి, ఆర్టీసీ విశ్రాంత కంట్రోలర్ వెంకటేశ్వర్లు, టీ కొట్టు నారాయణమ్మ కిరాణం కొట్టు లక్ష్మీదేవమ్మ కాశి నాయన భక్తురాలు లక్ష్మీనరసమ్మ,నారాయణమ్మ, లెక్చరర్ పాలకొలను రవీంద్రారెడ్డి,తదితరులు శ్రీ శ్రీ భగవాన్ కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

## మరొకసారి సత్తా చాటుకున్న "సూర్య ' విద్యా నికేతన్ పాఠశాల

గిద్దలూరు నగర పంచాయితీ స్థానిక సూర్య విద్యా నికేతన్ పాఠశాల నేడు ప్రకటించిన పదవతరగతి ఫలితాలలో మరోమారు ప్రభంజనం సృష్టించింది.యం.లక్ష్మి లహరి593/600 (హాల్ టికెట్ నెంబర్:2517123875 )మార్క్ లతో మొదటి స్థానాన్ని, పి.లారా రోజ్ 592/600(హాల్ టికెట్ నెంబర్:2517123672), ఎం.హాసిని592/600 హాల్ టికెట్ నెంబర్:2517123873) మార్కులతో ద్వితీయ స్థానాన్ని, కె. రామ్ చరన్590/600హాల్ టికెట్ నెంబర్:2517123905 )మార్కులతో తృతీయ స్టానన్ని సంపాదించి మాకెవ్వరు లేరు సాటి అని "సూర్య"విద్యార్ధులు మరొకసారి నిరూపించారు.పరీక్షకు హాజరైన 140 విద్యార్ధులకు గాను138 విద్యార్ధులు ఫస్ట్ క్లాస్,ఒక విద్యార్థి ద్వితీయ స్తాన్నని సాధించారు.590



మార్కులకు పైగా 4గురు580 పైగా 22మంది550 పైగా 71మంది,500 పైగా 121 మంది ఫలితాలను సాధించారు.పాఠశాలలో విద్యతో పాటు ఉత్తమ క్రమశిక్షణతో పాటు సర్వతోముఖాభివృద్ధి చెందే విధంగా ప్రతి విద్యార్థిని తయారు చెయ్యడమే సూర్య విద్యా నికేతన్ పాఠశాల నినాదం.ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్ధులను పాఠశాల కరస్పాండెంట్ డి. బ్రహ్మానందరెడ్డి,పాఠశాల డైరెక్టర్ డి. పద్మావ

## ఉర్దూ ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

కంభం: అజాతశత్రువుగా,అందరి అభిమానిగా గుర్తింపు పొందిన ఉర్దూ ఉపాధ్యాయుడు హబీబుర్ రెహమాన్ మండలంలోని తురిమెళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో 8 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం బుధవారం ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయుడు రెహమాన్ విద్యార్థులకు స్టీల్



బాక్సులు మిఠాయిలను, పాఠశాలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి. రంగనాయకులు,ఉపాధ్యాయులు, సిద్ధిక్, కరిముల్లా, శ్రీనివాసులు, ప్రేమలీల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ఆరాధన మహోత్సవం

కానుక ఏప్రిల్ 24 ఒంగోలు ప్రతినిధి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ఆరాధన మహోత్సవం ఒంగోలు మంగమూరు రోడ్డు జడ్పీ కాలనీలో బాబా మందిరంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఒంగోలు







నగరంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవా సమితి వారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎండాకాలం మంచినీరు చలివేంద్రాలు పేదలకు విద్యను అందించడం రిమ్స్ హాస్పటల్లో ప్రతిరోజు భోజనం పెట్టడం వంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు మందిర కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబా ఆరాధన సందర్భంగా ఉదయం ఓంకారం సుప్రభాత నగర సంకీర్తనతో ప్రారంభమై లోక కళ్యాణార్థం గాయత్రి మహా యజ్ఞం మహా నారాయణ సేవ అన్న సంతర్పణ వేద పటనము సంగీత విభావరి మ్యూజికల్ ప్రోగ్రాం వీణ మహా మంగళహారతి ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా మహిళా విభాగం మరియు యువజన విభాగం కార్యక్రమానికి వారు సేవలందించారు ఆరాధన మహోత్సవ సందర్భంగా ఒంగోలు నగర ప్రజలు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు

# పాములపాడులో ఆయిల్ ఫామ్ పంటలసాగుపై రైతులకు అవగాహన సదస్సు.



కానుక ప్రతినిధి పాములపాడు(ఏప్రిల్-24):- పాములపాడు లోని, వ్యవసాయ శాఖ కార్యాలయం దగ్గర పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ మరియు ఉద్యానవర శాఖ నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మండల ఉద్యానవన అధికారిణి కే.చందన, మండల వ్యవసాయ అధికారి ఎంపీ. ఫనీశ్వర్ రెడ్డి, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ ఎం.మహాదేవయ్య, డిప్యూటీ మేనేజర్ ఎస్.రమణారెడ్డి, మండల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ టిఏ.ఫయాజ్ లు మాట్లాడుతూ నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ %ఆ% ఆయిల్ ఫామ్ (ఎన్ఎంఈఓ-ఓ పి) స్కీం కింద ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకుంటే రైతులకు అందించే సబ్సిడీ గురించి వివరించారు. ఒక ఎకరాకు 57 మొక్కల చొప్పున, త్రిభుజాకార పద్ధతిలో నాటుకోవాలని అన్నారు. ఒక సంవత్సరం వయసు ఉన్న మొక్కలకు రైతు సబ్సిడీ 100% శాతం సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగవ సంవత్సరం నుండి గెలల దిగుబడి స్తుందన్నారు. ఈ స్కీం కింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన రైతులకు ఒక హెక్టారుకు, ఒక సంవత్సరానికి-10,500/- రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు సబ్సిడీ రూపంలో ఇస్తారన్నారు. ఈ సబ్సిడీ ఆయిల్ ఫామ్ పంట ఎరువుల ఖర్చుకు మరియు ఆయిల్ ఫామ్ మొక్కల మధ్యన అంతర్ పంటల సాగుకు ప్రోత్సాహకరంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ మొక్కలను త్రిభుజాకార పద్ధతిలో మొక్కకు మొక్కకు మధ్యన 9 మీటర్ల దూరం ఉండే విధంగా నాటుకోవాలన్నారు. ఒకసారి నాటుకుంటే 30 సంవత్సరాల వరకు పంట దిగుబడి ఇస్తాయన్నారు. నాలుగు సంవత్సరాల చివరి నుండి 20 సంవత్సరాల పాటు ఎకరాకు 1లక్ష నుండి 1,50,000 వరకు నికర ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. ఈ పంట వేసుకోవాలంటే నీటి వసతి కలిగి ఉండాలన్నారు. ఈ ఆయిల్ ఫామ్ గెలలు కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన ధరకు కంపెనీ వారు కలెక్షన్ సెంటర్ల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కావున నీటి వసతి కలిగిన ఆసక్తిగల రైతులు గ్రామ రైతు సేవా కేంద్రాన్ని సంప్రదిస్తే కంపెనీ అధికారులు, ఉద్యానవన శాఖ వారి సహాయంతో ఈ ఆయిల్ ఫామ్ మొక్కలను రైతుల పొలాల్లో నాటించి, ఎప్పటికప్పుడు సలహాలు అందిస్తూ, వీలైన దిగుబడులకు సాధించడానికి తోడ్పాటు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ సిబ్బంది, అగ్రికల్చర్ ఏఈఓ- మద్దిలేటి, మన ఊరి నేస్తాలు డైరెక్టర్ వాడాల కళ్యాణి, ఎంపీఈవోలు చాంద్ భాష, షేక్.మున్వర్, గాయత్రి, గ్రామ సచివాలయాల ఎంపీఈఓలు, ఉద్యానవన శాఖ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

# పాములపాడులో ఆయిల్ ఫామ్ పంటలసాగుపై రైతులకు అవగాహన సదస్సు.



కానుక ప్రతినిధి పాములపాడు(ఏప్రిల్-24):- పాములపాడు లోని, వ్యవసాయ శాఖ కార్యాలయం దగ్గర పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ మరియు ఉద్యానవర శాఖ నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మండల ఉద్యానవన అధికారిణి కే.చందన, మండల వ్యవసాయ అధికారి ఎంపీ. ఫనీశ్వర్ రెడ్డి, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ ఎం.మహాదేవయ్య, డిప్యూటీ మేనేజర్ ఎస్.రమణారెడ్డి, మండల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ టిఏ.ఫయాజ్ లు మాట్లాడుతూ నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ %ఆ% ఆయిల్ ఫామ్ (ఎన్ఎంఈఓ-ఓ పి) స్కీం కింద ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకుంటే రైతులకు అందించే సబ్సిడీ గురించి వివరించారు. ఒక ఎకరాకు 57 మొక్కల చొప్పున, త్రిభుజాకార పద్ధతిలో నాటుకోవాలని అన్నారు. ఒక సంవత్సరం వయసు ఉన్న మొక్కలకు రైతు సబ్సిడీ 100% శాతం సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగవ సంవత్సరం నుండి గెలల దిగుబడిస్తుందన్నారు. ఈ స్కీం కింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన రైతులకు ఒక హెక్టారుకు, ఒక సంవత్సరానికి-10,500/- రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు సబ్సిడీ రూపంలో ఇస్తారన్నారు. ఈ సబ్సిడీ ఆయిల్ ఫామ్ పంట ఎరువుల ఖర్చుకు మరియు ఆయిల్ ఫామ్ మొక్కల మధ్యన అంతర్ పంటల సాగుకు ప్రోత్సాహకరంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ మొక్కలను త్రిభుజాకార పద్ధతిలో మొక్కకు మొక్కకు మధ్యన 9 మీటర్ల దూరం ఉండే విధంగా నాటుకోవాలన్నారు. ఒకసారి నాటుకుంటే 30 సంవత్సరాల వరకు పంట దిగుబడి ఇస్తాయన్నారు. నాలుగు సంవత్సరాల చివరి నుండి 20 సంవత్సరాల పాటు ఎకరాకు 1లక్ష నుండి 1,50,000 వరకు నికర ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. ఈ పంట వేసుకోవాలంటే నీటి వసతి కలిగి ఉండాలన్నారు. ఈ ఆయిల్ ఫామ్ గెలలు కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన ధరకు కంపెనీ వారు కలెక్షన్ సెంటర్ల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కావున నీటి వసతి కలిగిన ఆసక్తిగల రైతులు గ్రామ రైతు సేవా కేంద్రాన్ని సంప్రదిస్తే కంపెనీ అధికారులు, ఉద్యానవన శాఖ వారి సహాయంతో ఈ ఆయిల్ ఫామ్ మొక్కలను రైతుల పొలాల్లో నాటించి, ఎప్పటికప్పుడు సలహాలు అందిస్తూ, వీలైన దిగుబడులకు సాధించడానికి తోడ్పాటు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ సిబ్బంది, అగ్రికల్చర్ ఏఈఓ- మద్దిలేటి, మన ఊరి నేస్తాలు డైరెక్టర్ వాడాల కళ్యాణి, ఎంపీఈవోలు చాంద్ భాష, షేక్.మున్వర్, గాయత్రి, గ్రామ సచివాలయాల ఎంపీఈఓలు, ఉద్యానవన శాఖ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

# బింగినపల్లి పంచాయతీలో పర్యటించిన మంత్రి స్వామి



కానుక ఏప్రిల్ 24 కొండేపి ప్రతినిధి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సచివాలయాలు వయోవృద్ధులు వాలంటీర్ల శాఖ మాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారు, మరియు రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆదేశాల మేరకు 2 గురువారం మత్స్యశాఖ అధికారులు సింగరాయకొండ మండలం బింగినపల్లి పంచాయతీలో పర్యటించారు. గతంలో బింగినపల్లిలో అక్రమ ఆక్వా సాగు వల్ల సాగునీరు కలుషితమై పంటలకు ఇబ్బందిగా మారిన తరుణంలో రైతులు రాష్ట్ర మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి ని కలిసి ఇక్కడ ఇబ్బందులను తెలియజేశారు.దీనికి స్పందించిన మంత్రి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. దీంతో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ మరికొందరు అధికారులతో కలిసి అక్రమంగా సాగు చేస్తున్న రొయ్యలు చెరువులను పరిశీలించారు.చెరువుల నుండి ఊట ఆబోతు వరవ ద్వారా బింగినపల్లి సాగునీటి చెరువుకు రావటాన్ని అధికారులు గ్రహించారు. దాదాపు 25 సంవత్సరాలుగా రైతులు ఇబ్బంది పడుతూ గ్రామాల్లో మంచినీటి బోర్లు బావులు ఉప్పునీరుగా మారిపోయాయని చెరువులోకి వచ్చిన నీరు పంటలకు పనికిరాకుండా పోతుందని రైతులు అధికారులకు విన్నవించారు. ఎగువ ప్రాంతంలో ఉండే కొన్ని ఆక్వా కంపెనీలు,ప్రైవేట్ ఫ్యాక్టరీలు నుండి కూడా కలుషిత నీరు ఈ కాలువ ద్వారా చెరువులోకి ప్రవేశిస్తున్నాయని రైతులు వివరించారు. మత్స్య శాఖ ఉన్నతాధికారులు రైతుల విన్నపాలను ఓపిగ్గా ఆలకించి దాదాపు రెండు కిలోమీటర్ల మేర మోటార్ సైకిల్ పై ప్రయాణించి మన్నేటిని సైతం పరిశీలించారు. రైతులు పడుతున్న ఇబ్బందులను గ్రహించారు. ఈ విషయం అక్రమ ఆక్వా సాగు రైతులు ముందుగానే పసిగట్టి వరవలో ఉన్న ఉప్పు నీటిని పక్కకు మళ్ళించారు. అయినప్పటికీ ఆబోతు వరవ పైభాగమున దాదాపు పది మీటర్లు ఎత్తులో ఉన్న చెరువుల ఊట వరములోకి రావటాన్ని చూసిన అధికారులు నివ్వర పోయారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కి మరియు ఉన్నతాధికారులకు వివరిస్తామని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులతో పాటు స్థానిక తెలుగుదేశం నాయకులు సాగునీటి సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రభంజనం

**విద్యార్థిని విద్యార్థులను అభినందించిన కళాశాల కరస్పాండెంట్ కె వి వర్గీస్**

ఉలవపాడు ఏప్రిల్ 24 కానుక ప్రతినిధి. ఉలవపాడు మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి విజయభేరి మోగించారు.ఉలవపాడు మండల స్థాయిలో సిహెచ్. వెంకటరామిరెడ్డి, 592/600 మండల స్థాయిలో ప్రథమ స్థానం,కె భాగ్యశ్రీ,585/600 మండల స్థాయిలో ద్వితీయ స్థానం, కె పూజిత నాగశ్రీ584/600 తృతీయ స్థానం సాధించినట్లు సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కె.వి వర్గీస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మా పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం కె.వి వర్గీస్,కె.వి షీనా, అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.




# మొన్న శ్రీమంతుడు నేడు ఉపాధి కూలి...

**వలస కూలీలను నివారించడమే ప్రభుత్వ లక్ష్యమన్న మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్...**




కానుక ఏప్రిల్ 24 మార్కాపురం ప్రతినిధిమండలంలోని దరిమడుగు గ్రామ పరిధిలోని వెలుగొండ ప్రాజెక్టు పునరావాస కాలనీ ఇడుపూరు 1 వద్ద జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రాజెక్టు కాలువ లో పిచ్చి చెట్ల తొలగింపు పనులను సబ్ కలెక్టర్ పరిశీలించారు. పని చేస్తున్న ప్రదేశంలో కూలీలతో పాటు కొంత సమయం గొడ్డలితో పిచ్చి చెట్ల ను తొలగించి గడ్డపారతో మట్టిని తవ్వడం, పారతో మట్టి ఎత్తుకొని కాలువ కట్టపై పోయడం వంటి పనులను సబ్ కలెక్టర్ చేసి కూలీలకు ఉత్సాహాన్ని నింపారు.పని చేస్తున్న ప్రదేశంలో తాగునీటి సౌకర్యం, నీడ వసతి, ప్రాథమిక చికిత్స వంటి సదుపాయాలు చేస్తున్నారా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. **రోజువారి కూలీ ఎంత మేర వస్తుందని అడిగి తెలుసుకున్న : సబ్ కలెక్టర్...**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల విషయంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఉపాధి హామీ కూలీలకు హామీ ఇచ్చిన సబ్ కలెక్టర్..

# గడపరాయిలో గణజీవామృతం సామూహిక తయారీ

**ప్రకృతి సేద్యం అభివృద్ధికి రైతుల కృషి.**
**మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్**



చింతపల్లి ఏప్రిల్ 24 కానుక ప్రతినిధి: ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి చింతపల్లి మండలంలోని గడపరాయి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసు ఆధ్వర్యంలో గణజీవామృతం సామూహిక తయారీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 20 మంది ఉత్తమ రైతులు ఒకేరోజు 100 కిలోల గణజీవామృతాన్ని సిద్ధం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు గణజీవామృతం మరియు ద్రవ జీవామృతం తయారీ విధానం, అవసరమైన పదార్థాలు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించబడింది. ప్రకృతి సేద్యంలో గణజీవామృతం వాడకం పంటల ఆరోగ్యానికి, నేలపాలీల పెంపుదలకు ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు. రాబోయే 2025%-%26 ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి రైతు తప్పనిసరిగా నవధాన్యాల సాగు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ఇతర గ్రామాల రైతులకు ఆదర్శంగా నిలిచేలా ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి డివిజన్ ఇంచార్జ్ జె. వెంకటరమణ, యూనిట్ ఇంచార్జ్ కొర్ర మోహన్ రావు, ఐసీఆర్పీలు గడుతూరి బొజ్జి పడాల్, కోరాబు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన చింతపల్లి ముత్యాలమ్మ అమ్మవారి జాతర.

**జాతరలో ఎక్కడ ఎటువంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు.**



చింతపల్లి ఏప్రిల్ 24 కానుక ప్రతినిధి: మన్యం ఆరాధ్య దైవం, గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఉత్సవ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దురియ హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, పోతురాజు బాలయ్య ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ జాతర 24 నుంచి 27 వరకు నిర్వహించబడుతుందని వారు తెలిపారు. 110 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఉత్సవం, పాడేరు మోదకొండమ్మ అమ్మవారి జాతర తర్వాత ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో జరిగే అతిపెద్ద జాతరగా గుర్తించబడింది. ఈ జాతరలో ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు, పసుపు, కుంకుమలు సమర్పించి, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా నిర్వహించబడుతుంది. ఈ జాతరలో భాగంగా అమ్మవారి గరగలు సుర్ల వారి వంశీయుల స్థావరాల నుంచి సతకం పట్టు వద్దకు తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సతకం పట్టు వద్ద ప్రత్యేక సంబరాలు నిర్వహించి, చింతపల్లి ప్రాంతం తో పాటు తమ కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని దర్శించుకుని, మొక్కులు తీర్చుకుంటారు. ముత్యాలమ్మ జాతరకు ఎన్నడు లేని రీతిలో హర్షం నెలకొంది. భక్తుల రాకపోకలతో గ్రామం సందడిగా మారింది. ఈ సందర్భంగా దుకాణదారులు పెద్ద సంఖ్యలో పోటీ పడి తాత్కాలిక షాపులను ఏర్పాటు చేశారు. వీటిలో పూజా సామగ్రి, జవళీలు, ఆభరణాలు, బొమ్మలు, పిల్లల ఆటబొమ్మలు, ఫుడ్ స్టాళ్లు వంటి వాటితో పాటు స్థానిక హస్తకళలతో కూడిన వస్తువులు కూడా ఉన్నాయి. వాణిజ్య దృష్టితో చాలా మంది వ్యాపారులు పొరుగు గ్రామాలు, పట్టణాల నుంచి కూడా వచ్చి తమ దుకాణాలను ఏర్పాటు చేశారు. ఇది జాతరకు వాణిజ్యరంగంలో కొత్త ఊపునిస్తూ, స్థానికులకు ఆదాయ మార్గాలు అందిస్తోంది. జాతర వేళలో ఇలాంటి వాణిజ్య చర్యలు ఆర్థికంగా గ్రామానికి చక్కటి అవకాశాలను కలిగిస్తున్నాయి. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య రికార్డు స్థాయిలో ఉండే అవకాశం ఉన్నందున, దుకాణదారుల ఉత్సాహం మరింతగా కనిపిస్తోంది.ముత్యాలమ్మ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని గుర్తించి, భద్రతా పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, పోలీస్ పికెట్లు, క్యూలైన్లు మరియు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, భక్తుల రక్షణకు ప్రతి జాగ్రత్త తీసుకుంటున్నారు.

# మాట తప్పిన కూటమి - నమ్మి మోసపోయిన ఆదివాసీలు !..

**"దిక్కుతోచక అసాంఘిక కార్యకలాపాల వైపు యువత చూపు !...**
**ఆదివాసీల బ్రతుకులతో ఆటలు ఆడుకుంటున్న ప్రభుత్వాలు !...**
**ఎ-జి"ఆదివాసీ సంఘాల కూటమి"(%ASK%) నాయకులు**



రంపచోడవరం ఏప్రిల్ 24( కానుక న్యూస్ ఏఎస్ఆర్ జిల్లా ఇంచార్జి పండు):తాము అధికారంలోకి వస్తే ఆదివాసీ యువతకు జి. ఓ నెంబర్ 3 తీసుకొచ్చి 100% ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో %CM% శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట (హామీ) ఇచ్చి, ఇప్పుడు అధికారంలోకి వచ్చాకా దాని సంగతి ప్రక్కన పెట్టి మెగా %DSC% ని ప్రకటించి ఆదివాసీలను తీవ్రంగా మోసం చేసారని "ఆదివాసీ సంఘాల కూటమి" (%ASK%)నాయకులు "ఆదివాసీ చైతన్య వేదిక" అధ్యక్షులు వెదుళ్ల లచ్చిరెడ్డి, "ఆదివాసీ గిరిజన సంఘం" రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, "ఆదివాసీ సంక్షేమ పరిషత్" (274/16) జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు లు విమర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ విషయంపై అసంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని రావటంలో విఫలం అయ్యారని, ఇలాంటి చేతకాని ప్రజాప్రతినిధులను ఎన్నుకుని తప్పు చేశామని, కూటమి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని ఆదివాసీలు మనోవేదన చెందుతున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ది చెప్తామని హెచ్చరించారు. ఉద్యోగాలు లేకా ఇప్పటికే చాలా మంది ఆదివాసీ యువత గంజాయికి , మద్యానికి, జూదానికి (పేకాట, చిత్తూలాట, కోడి పందాలకు) అలవాటు పద్దారని, 100% ఉద్యోగాలు లేకపోవటంతో 95 శాతం యువత అసాంఘిక కార్యకలాపాల వైపు చూసే అవకాశం ఉందని, అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని వారు అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన వారందరి ఉద్దేశ్యం ఒక్కటేనని, ఆదివాసీలను ఆర్థికంగా అభివృద్ధి చెందనివ్వకూడదని, అందుకే ఆదివాసీలకు 100% ఉద్యోగాలు కల్పించకూడదని , ఆ విధంగానే నాణ్యమైన విద్య కూడా అందివ్వకూడదని , వ్యాపారం లాంటివి కూడా చేయానియకూడదని , అలాగే రూ.5 లక్షల పైబడి సబ్సిడీ లోన్స్ ఇవ్వకూడదని, ఇస్తే ఆదివాసులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని , ఆర్థికంగా అభివృద్ధి చెందితే రాజకీయ పార్టీల వైపు చూడారనే ఉద్దేశ్యంతో అన్ని విధాలా వారిని అణచివేసి బానిసలుగా చేసి, జి. ఓ లను చట్టాలను నిర్వీర్యం చేయాలని ప్రభుత్వాలు ఆదివాసీల బ్రతుకులతో ఆటలు ఆడుకుంటున్నాయని, ఏజెన్సీ ప్రాంతాన్ని నాన్ ఏజెన్సీ ప్రాంతంగా మార్చాలని ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని వారు ఆరోపించారు.

కానుక తెలుగు దినపత్రిక

శుక్రవారం 25 ఏప్రిల్ 2025

## హత్యకు గురైన వీరయ్య చౌదరి భౌతికకాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు

**అమ్మనబ్రోలు గ్రామానికి వచ్చి వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు చంద్రబాబు పరామర్శ**

ఒంగోలులో నిన్న రాత్రి హత్యకు గురైన టిడిపి నేత వీరయ్య చౌదరిభౌతికకాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చేరుకున్న సీఎం, వీరయ్య చౌదరి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం, వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆ కుటుంబా



న్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని వెల్లడించారు. కరడుగట్టిన నేరస్తుల కంటే దారుణంగా హత్య చేశారని, 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయంటే ఎలా చంపారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వారు భూమ్మీద ఉండేందుకు అనర్హులు... వారిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుని తీరుతామని స్పష్టం చేశారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

కానుక ఏప్రిల్ 24 ఒంగోలు ప్రతినిధి పలు కార్యక్రమాలలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు తొలుత ...ముందుగా ఒంగోలు నగరంలోని రిమ్స్ హాస్పిటల్ నందు శ్రీ భగవాన్ సత్యసాయిబాబా వారి అన్నదానం నూతన కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో




పాల్గొన్నారు)ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ మంగమూరు రోడ్డు జంక్షన్ నందు %రూ%1 రీడింగ్ రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారునగరంలోని 33వ డివిజన్ నందు శ్రీ భగవాన్ సత్యసాయిబాబా అరాధోత్సవం సందర్బంగా పూజ కార్యక్రమం మరియు అన్నదానం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు


## దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జనసేనకాశీనాథ్




కానుక ఏప్రిల్ 24 మార్కాపురం ప్రతినిధిప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు బజాజ్ ఎలక్ట్రానిక్స్ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బట్టగిరి మురళిదర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## తలమంచి శ్రీను వర్ధంతి సందర్భంగా రక్తదానం

కానుక ఏప్రిల్ 24 కందుకూరు రూరల్ ప్రతినిధి కందుకూరు మండలం కొండముడుసు పాలెం గ్రామానికి చెందిన తలమంచి వంశీ తండ్రి అయిన తలమంచి శ్రీను మొదటి వర్ధంతి సందర్భంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు రక్త దానం చేసి వాళ్ళ నాన్నగారికి ఘనమైన నివాళులు అర్పించారు.ఇలా వర్ధంతికి రక్తదానంతో నివాళులు అర్పించి కందుకూరు పట్టణ



యువతకి ఒక మంచి సంస్కృతితో స్ఫూర్తిగా నిలిచిన తలమంచి వంశీ కి కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ షాజుద్దీన్ , కందుకూరు రెడ్ క్రాస్ ఛైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు అభినందనలు తెలియజేశారు.యువత అందరూ మీ రక్తదానంతో మీకు ఇష్టమైన వారి పుట్టినరోజులకి, పెళ్ళిరోజులకి శుభాకాంక్షలు మరియు జయంతి, వర్ధంతిలకు నివాళులు అర్పించి తద్వారా ఈ ఎండాకాలంలో రక్తం సకాలంలో లభించక ఇబ్బంది పడే మరొక కుటుంబంలో సంతోషాలు నింపాలని, ఆరోగ్యవంతమైన యువత అందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కందుకూరు రెడ్ క్రాస్ ఛైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు ఆకాంక్షించారు

## పవన్ కళ్యాణ్ గారి ఫోటోని బహుకరించిన దారం పవన్ కుమార్



కానుక ఏప్రిల్ 24 కందుకూరు రూరల్ ప్రతినిధి నెల్లూరు జిల్లాకందుకూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇన్చార్జి పులి మల్లికార్జున ఆదేశాల మేరకు, జనసేన పార్టీ నాయకులు దారం పవన్ కుమార్ ఆధ్వర్యంలో కందుకూరులో కోవూరు రోడ్డులో ఎర్రగొండ పాలెం నందు ఉన్నటువంటి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని పార్టీ నాయకులు ఈరోజు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారం పవన్ కుమార్, మన్నేపల్లి భరత్, ముద్దబత్తిన సాయి, కొండేటి తరుణ్ పాల్గొన్నారు.

## జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ..

కానుక ఏప్రిల్ 24 కందుకూరు ప్రతినిధిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (%APSSDC%) ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ సోమవారం ఉదయం టి.ఆర్.ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ నందు జరుగు జాబ్ మేళాను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు..జాబ్ మేళా కు హాజరు కావాలనుకునే నిరుద్యోగ యువతీ యువకులు ముందుగా ఈ కింది వెబ్ సైట్ ద్వారా



వివరములను నమోదు చేయించుకొని జాబ్ మేళా కు హాజరు కావాలని తెలిపారు వెబ్ సైట్ లింక్ %https:// naipunyam.ap.gov.in/user - registration %వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు.. ఇమ్రాన్ 9848050543, బాలశ్రీ 6301543185 శ్రావణి 7286822789 స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం సూచించింది

## జమ్మూ కాశ్మీర్లో పర్యాటకుల పై ఉగ్రవాద దాడి హేయమైన చర్య - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

పానుక ఏప్రిల్ 24 కందుకూరు ప్రతినిధి జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సాటిమనుషుల పట్ల ఇలా అమానుషంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ వాసులు చంద్రమౌళి, మధుసూధన్, అలాగే ఇతర ప్రాంతాలకు చెందిన వారి మృతిపట్ల ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సంతాపం తెలియజేశారు...

## శ్యామల సేవలు బేష్! వక్తలు

కానుక ఏప్రిల్ 23 వలేటివారిపాలెం ప్రతినిధి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోకూరుసైన్స్ఉపాధ్యాయురాలు వెల్లంకి శ్యామలఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మానం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాస రావు అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ



కార్యక్రమం లో వివి పాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం కమల్ కుమార్ , శాఖవరం హెచ్ఎంచిన్నయ్య , ఎం ఈ ఓ మల్లిఖార్జున మాట్లాడుతూ శ్యామల క్రమశిక్షణ, అంకిత భావం గురించి వివరించారు. మల్లిఖార్జున శర్మ, కుమారుడు కార్యక్రమం ఏవి రావు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు మాల్యాద్రి కవితా సందేశం అందించారు.పాఠశాల స్టాఫ్ రవిచంద్ర, ఎస్ వి ఎల్ నరసింహం, కృష్ణలీల, రమణ, కాంతమ్మ, ప్రమీల, శ్రీనివాస రావు పాల్గొన్నారు

## పొగాకు రైతులకు మద్దతు ధర ప్రకటించాలి



కానుక ఏప్రిల్ 24 కొండేపి ప్రతినిధి కొండేపి లో ఉన్న పొగాకు బోర్డు లో బిడ్డింగ్ ని పరిశీలించి రైతుల పక్షాన నిలబడి నిరసన తెలుపుతూ రైతు కు మద్దతు ధర కల్పించమని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఒంగోలు నియోజవర్గ వైసిపి అ ఇంచార్జ్ చుండూరి రవి బాబు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రైతులతో కష్ట నష్టాలు గురించి వివరాలు సేకరించి అధికారులను మద్దతు ధర కల్పించాలని వ్యాపారులతో చర్చించాలని కోరారు

## టెర్రరిస్ట్ల దాడిని తీవ్రంగా ఖండించిన తూమాటి మాధవరావు

కానుక ఏప్రిల్ 24 కందుకూరు ప్రతినిధి జమ్ముకశ్మీర్ ఉగ్రదాడిలో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ వాసుల మరణంపై ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనమండలి సభ్యులు లితూమాటి మాధవరావు లి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటనలో టెర్రరిస్ట్ల దాడిని తీవ్రంగా ఖండించారు. బాధిత కుటంబీకులకు మాధవరావు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మృతులకు సంతాపం ప్రకటించారు. ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. పర్యాట



కులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు పేర్కొన్నారు. బాధిత కటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

## జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కానుక ప్రతినిధిజమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య. ఈ దాడిలో 26 మంది చనిపోవడం, 17 మంది గాయపడటం మనసును తీవ్రంగా కలిచి వేసింది. మృతుల కుటుంబాలకు ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నరు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నాను. ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్నివిధాలుగా



అండగా నిలబడాలి అని కోరుతున్నాము. అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి, ఉగ్రవాదం పైన ఉక్కుపాదం మోపాలి అని అన్నారు



మద్యం బాటిల్ల వాహనం బోల్తా మద్యం సీసాల కొసం ఎగబడుతున్న మందు బాబులు..ప్రకాశంజిల్లా పొదిలి మండలం సలకనూతల గ్రామం వద్ద మార్కాపురం నుంచి దర్శి కి మద్యం లోడ్ తో వెళుతున్న వాహనం ప్రమాదానికి గురై రొడ్డు పై బొల్తాపడింది....రోడ్డు పై మద్యం బాటిల్లు చిందరవందర గా పడటంతో మద్యం కోసం ఎగబడ్డ మందు బాబులు..వ్యాన్ డ్రైవర్ కు స్వల్పగాయాలు..

## ముత్యాలమ్మ ఆలయంలో దుర్ఘటన... గుర్తుతెలియని సాధువు మృతి.

**చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు.**

చింతపల్లి, ఏప్రిల్ 24 కానుక ప్రతినిధి: చింతపల్లి మండలంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆవరణంలో గుర్తు తెలియని సాధువు మృతి చెందిన ఘటన స్థానికులను కలిచివేసింది. ఈ సందర్భంగా చింతపల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత వారం రోజులుగా సాధువు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సాధువు మృతి చెందినట్టు సమాచారం. తోటి సాధువుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్య సమస్యల కారణంగానే ఇది జరిగి ఉండొచ్చని భావిస్తున్నాం అన్నారు. మృత



సాధువు వివరాలు తెలియకపోవడం నేపథ్యంలో, అతని కుటుంబ సభ్యులను గుర్తించే చర్యలు ముమ్మరం చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. అంతేకాకుండా, మృతదేహాన్ని ఆదివారం వరకు చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఉంచినట్లు చెప్పారు. అతని గురించి ఎవరైనా వివరాలు తెలిస్తే, వెంటనే చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్ఐ వెంకటేశ్వరరావు కోరారు.

## ఘనంగా జాతియ పంచాయితిరాజ్ దినోత్సవం

దేవీపట్నం ఏప్రిల్ 24 (కానుక న్యూస్ ఏఎస్ఆర్ జిల్లా ఇన్చార్జి పండు): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం శరభవరం పంచాయతీలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో మహాత్మ గాంధిజీ కి డా "బిర్ అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం లో తెలుగు పార్టీ మాజీ మండల ప్రసార కార్యదర్శి జొన్నల శ్రీనివాస్



కుమార్ వార్డ్ నెంబర్ చిక్కా ల భురయ్య పిసా ఉపాధ్యక్యులు కొమరం నాగబాబు మాజీ ఆదర్శ రైతు కుజం తాతాజి దొర మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జొన్నల రాంబాబు తెలుగు యువత కర్యద ర్శి జోగి చిన్న కాసు కారం సత్యనారాయణ కురసం పెరమ్మ తుర్రం కుమారీ పంచాయతీ కార్య దర్శి రాంబాబు ఐ సి డి సి ఆఫీస్ ఈశ్వరి వెలుగు సిసి శ్రీరామ్ సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ అమ్మాజీ కంప్యూటర్ ఆపరేటర్ గణేష్ ఇంజనీరు పెనుబోతుల సీతా మరియు అన్ని డిపార్ట్మెంట్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## పహల్గాంలో ఉగ్రదాడి ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది...

మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా....

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...

చిత్తూరు జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలో ట్రెక్కింగ్‌లో ఉన్న పర్యాటకులపై ఉగ్రమూకలు దాడి చేసిన ఘటన కాశ్మీర్ నే గాక దేశాన్నే కుదిపేయడం పై గురువారం ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య ఆయన ఖండించారు. ఈ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను బాధించి



ందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడం అభినందనీయమన్నారు. అలాగే ఉగ్రవాదం పై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## అత్యధిక మార్కులు సాధించిన "స్పందన" విద్యార్థులను అభినందించిన పాఠశాల డైరెక్టర్.

2025 పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి అభినందించారు. గురువారం నాడు పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన జి.వి.లయ(586), కె.ధరణి(578), షేక్.మహమ్మద్ ఆరీఫ్(578), కె.యశోకీర్తి(563),యం.రోహిణి(561), డి.రాంచరణ్ తేజ(560), డి.దివ్యశ్రీ(559), డి.వైష్ణవి(558), యం.మధు సాయి(556), పి.యశ్వంత్(555), వి.సౌజన్య(553), మరియు షేక్.యాస్మిన్(553) లను శాలువా మరియు మెమెంటోతో సన్మానించారు.ఈ సంధర్భంగా డైరెక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్పందన విద్యాసంస్థ నుంచి పరీక్ష రాసిన విద్యార్థులలో 12 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా మరియు ఏకంగా 22 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని తెలిపారు. ఈ ఫలితాలతో కేవలం ఒకరితో మాత్రమే అత్యధిక మార్కులు సాధింపచేయడమే కాకుండా, ఎక్కువ మంది విద్యార్థులతో అత్యుత్తమ మార్కులు సాధింపచేయడమే మా పాఠశాల నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దాదా ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



కంభం పట్టణం, స్మార్ట్ బజార్ పక్కన తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్ అత్తర్ దాదా నూతనంగా ఏర్పాటు చేసిన "దాదా ఫుడ్ కోర్ట్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ గా చేసి ఫుడ్ కోర్టును ప్రారంభించారు. మంచి రుచిని, నాణ్యతను ప్రజలకు అందించి మంచి లాభాలతో వ్యాపారం ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ పదవ తరగతి స్కూలు ఫస్ట్ ర్యాంక్ నిత్యశ్రీ



శ్రీకాళహస్తి కానుక ప్రతినిధి:పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ ఎనిమిదవ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, శ్రీకాళహస్తి ఎఈఓలు భువనేశ్వరి, ఎంఈఓ 2 బాలయ్య, పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని పానగల్ ప్రాంతానికి చెందిన రమణ నందినిలా కుమార్తె వి.నిత్యశ్రీ 585 మార్కులతో స్కూల్ ఫస్ట్ గా నిలిచింది. విద్యార్థినీ సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి మెడల్ తో సత్కరించారు. ఈ సంవత్సరములో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసలై.. బతుకు భారమై..!

పెదవాల్తేరు : నగరంలో మద్యం, గంజాయి, డ్రగ్స్ తీసుకుంటున్న బాలల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వీరిలో 12 నుంచి 17ఏళ్లలోపు వారు అధికంగా ఉన్నారు. ఈ వయసులో మత్తుకు బానిసైతే దాని నుంచి బయటపడడం అంత సులువు కాదని మానసిక వైద్యులు చెబుతున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేని పిల్లలే వ్యసనపరులుగా మారుతున్నారని వైద్యుల పరిశీలనలో తేలింది. పరిస్థితి చేయి దాటిన తర్వాత తల్లిదండ్రులు మేల్కొంటున్నారు. చివరికి పెదవాల్తేరు ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలోని వ్యసన విముక్తి కేంద్రానికి తీసుకొస్తున్నారు.

**బాధితుల్లో కనిపించే లక్షణాలు:**
నిద్ర సరిగా పట్టకపోవడం, చేతులు, కాళ్లు వణకడం, నిత్యం ఆందోళనగా ఉండడం, తరచూ భయ పడడం, ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు ఊహించుకోడం, చిన్న విషయాలకే అసహనం, కోపం ప్రదర్శించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**70శాతం మందికి స్వస్థత:** మానసిక ఆసుపత్రిలోని వ్యసన విముక్తి కేంద్రానికి రోజుకు 5 మంది బాధితులు వస్తున్నారు. వైద్యులు వీరికి 3 వారాలపాటు చికిత్స అందిస్తున్నారు. బాధితుల్లో 70 శాతం మంది




పూర్వపు స్థితికి వస్తున్నారు. నయమైన తర్వాత బయటకు వెళ్లిన వారిలో 30శాతం మంది తిరిగి మత్తుకు బానిసలవుతున్నారు. వారిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకొస్తున్నారు. వీరిని సాధారణస్థితికి తీసుకురావడం వైద్యులకు కత్తిమీద సాములా మారుతోంది. మళ్లీమళ్లీ మత్తుకు బానిసైన వారిని తీవ్ర ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని మానసిక వైద్యులు చెబుతున్నారు.

**ఇవిగో ఉదాహరణలు..**
తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగులు. ఆ బాలుడు ఒంటరితనాన్ని అనుభవిస్తున్నాడు. స్కూల్‌కు వెళ్లకుండా చెడు స్నేహాలకు లోనయ్యాడు. సిగరెట్లు, మద్యం తాగడంతోపాటు మాదక ద్రవ్యాలకు బానిసయ్యాడు. పరిస్థితి తీవ్ర స్థాయికి చేరడంతో తల్లిదండ్రులు గుర్తించి మానసిక ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స అందిస్తున్నారు.
బాలికకు 13ఏళ్లు. తండ్రి లేడు. తల్లి పనిచేస్తూ కుమార్తెను చదివిస్తోంది. ఆమె సరిగా స్కూల్‌కు వెళ్లకుండా యువకులతో స్నేహం చేసింది. వారితో సినిమాలకు వెళ్లడంతోపాటు సిగరెట్లు, మద్యం, గంజాయి, డ్రగ్స్ అలవాటు చేసుకుంది. చదువు మానేసి వ్యసనాలకు బానిసగా మారి తల్లితో గొడవ పెట్టుకునేది. చివరికి తల్లి కుమార్తెను మానసిక ఆసుపత్రికి తీసుకొచ్చి వైద్యం చేయిస్తోంది.

**తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనిస్తుండాలి**
ప్రధానంగా 18ఏళ్లలోపు పిల్లలు మద్యం, గంజాయి, సిగరెట్లు, వైట్నర్, మత్తు ఇంజక్షన్లకు అలవాటు పడుతున్నారు. దీనికి కారణం తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడమే. 23ఏళ్లలోపు మత్తుపదార్థాలు తీసుకున్నవారు వ్యసనపరులుగా మారిపోతున్నారు. ఆ వయసు తర్వాత తీసుకున్నవారు బానిసలుగా మారడం లేదు. అందుకే పిల్లలకు 23ఏళు వచ్చే వరకు తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి.
డాక్టర్ ప్రసన్నకుమార్, మానసిక వైద్యులు

# పహల్గాం మృతులకు నివాళులర్పించిన కార్పొరేటర్ నరసింహాచారి.

- ఉగ్రదాడికి పాల్పడటం సిగ్గుమాలిన చర్య: డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ,ఆర్సి.మునికృష్ణ.
- మతాన్ని అడిగి హతమార్చడం పిరికిపంద చర్య: కార్పొరేటర్ ఎస్కే.బాబు.
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను: కార్పొరేటర్ నరేంద్ర.




తిరుపతి/హైదరాబాద్ కానుక ఎడిటర్ లక్ష్మి(గురువారం 24 ఏప్రిల్): కాశ్మీర్ పహల్గాంలో అమాయకమైన పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో అమాయకమైన 26 మంది మరణించిన వారికి తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో ఉగ్రదాడులకు అకారణంగా మరణించిన పర్యాటకులకు నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహాచారి మాట్లాడుతూ స్థానిక డివిజన్ కార్పొరేటర్లతో,డిప్యూటీ మేయర్లతో,అడిషనల్,అసిస్టెంట్ కమిషనర్లతో,ఆర్.ఓ,కంకణాల రజనీకాంత్,నాయకులతో కొద్దిపాటి మౌనం పాటిస్తూ నివాళులర్పించామన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాశ్మీర్ లో గల పహల్గాంలో ఉగ్రదాడులకు పాల్పడటం సిగ్గుమాలిన చర్య అని కూటమి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మృతి చెందిన వారిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు కూడా ఉన్నారన్నారు. త్రివిధ దళాలకు చెందిన ఇండియన్ నేవిలో లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ సైతం ప్రాణాలు కోల్పోవడం దేశానికి తీరని లోటునని ఇలాంటి చర్యల వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోయారని కార్పొరేటర్లతో,డిప్యూటీ మేయర్లతో,అధికారులతో కార్పొరేటర్ నరసింహాచారి వాపోయారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు,సిబ్బంది, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# రుణాల చెల్లింపుల్లో అక్రమాలకు చెక్



చిత్తూరు : డ్వాక్రా సంఘ సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణ వాయిదాల నగదు ప్రతి నెలా సంఘ అధ్యక్షురాలు లేదా సీఏలకు అప్పగిస్తుంటారు. వారు విధిగా ఆ మొత్తాన్ని బ్యాంకుల్లో చెల్లిస్తారు. కొన్నిసార్లు సీఏలు, కొందరు సంఘ సభ్యులు వాటిని సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. కొన్నాళ్లకు విషయం వెలుగులోకి వచ్చినా వారి నుంచి ఆ మొత్తాన్ని రాబట్టడం చాలా కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నగదు రహిత సేవలకు ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా స్త్రీనిధి పేమెంట్ యాప్‌ను అందుబాటులోకి తేనుంది. పుంగనూరులో స్వయం సహాయక సంఘాల పేరుతో రూ.32 లక్షలు రుణం తీసుకుని రిసోర్స్‌పర్సన్ అక్రమాలకు పాల్పడిన సంఘటన ఇటీవల వెలుగు చూసింది. తిరిగి చెల్లించకపోవడంతో ఆర్‌పీ అవకతవకలు బహిర్గతమయ్యాయి.
చిత్తూరు గ్రామీణ మండలం తాళంబేడులో రెండు గ్రామ సమాఖ్యల్లో గతంలో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు రూ.కోటికి పైగా సంఘమిత్రలు స్వాహా చేశారు. దీనిపై అప్పట్లో కేసులు నమోదయ్యాయి. ఇంకా కోర్టులో కేసు నడుస్తోంది. జిల్లాలో అప్పుడప్పుడూ ఇలాంటి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. సంఘ సభ్యులు పసిగట్టి అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటనలు అనేకం. వెలుగులోకి రానివి ఉన్నాయి.

జిల్లాలో గ్రామ సమాఖ్యలు: 1,247
స్వయం సహాయక సంఘాల సభ్యులు: 35,643
సంఘాల్లోని సభ్యుల సంఖ్య: 3,70,419
2025-26లో స్త్రీనిధి లక్ష్యం: రూ.346 కోట్లు
2024-25లో: రూ.155 కోట్లు
2024-25లో ఇచ్చిన స్త్రీనిధి రుణం: రూ.206 కోట్లు

బ్యాంకు, స్త్రీనిధి రుణ వాయిదాల చెల్లింపులను ఆఫ్‌లైన్ పద్ధతిలో బ్యాంకులకు వెళ్లి సభ్యులు చెల్లించేవారు. గతంలో ఆటో డెబిట్, పేటీఎంల ద్వారా కూడా చేసేవారు. కొత్తగా తీసుకురానున్న స్త్రీనిధి పేమెంట్ యాప్‌తో సభ్యులు నెలవారీ వాయిదాలను ఆఫ్‌లైన్‌లో చెల్లించవచ్చు. వెంటనే చరవాణికి సంక్షిప్త సందేశం వస్తుంది. వెలుగు సంఘాల సభ్యులు ఈ యాప్‌ను ప్లే స్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గ్రామ సంఘాలు, స్వయం సహాయక సంఘాల వారీగా తీసుకున్న రుణాలకు సంబంధించిన వాయిదా చెల్లింపులు ఎలా జరుగుతున్నాయనే విషయాన్ని అధికారులు ఈ యాప్ ద్వారా తెలుసుకునే వీలుందని స్త్రీనిధి ఏజీఎం ప్రకాష్ తెలిపారు.

# నాణ్యత లోపం, నిధుల దుర్వినియోగం



చిత్తూరు : రహదారులు, భవనాల శాఖ(ఆర్అండ్‌బీ) నేతృత్వంలో వైకాపా హయాంలో చేపట్టిన రహదారుల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో 2019-24 వరకు అత్యవసర మరమ్మతులు, ప్రత్యేక మరమ్మతులు, నిర్వహణ పేరిట చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని తెదేపా అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గత ఐదేళ్లలో చేపట్టిన 24 రహదారుల నిర్వహణ పనులపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ చేపట్టింది.

**ఈ రికార్డులివ్వండి**
బిడ్ డాక్యుమెంట్, టెక్నికల్ బిడ్-ప్రైస్ బిడ్ ఎవాల్యుయేషన్, రివర్స్ టెండరింగ్ డాక్యుమెంట్.
ఎస్టిమేట్, వర్కింగ్ ఎస్టిమేట్ ఇన్ ఫుల్ షేప్.
అగ్రిమెంట్, సప్లిమెంట్ అగ్రిమెంట్.
ఎంబుక్స్.
క్రాస్ సెక్షన్ బుక్‌లెట్స్, ఎల్ఎఫ్ బుక్స్.
క్వాలిటీ కంట్రోల్ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్స్ ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కోరారు.

పనుల వివరాలు..: చిత్తూరు-పాటూరు వయా ఐరాల రోడ్డు, పత్తికొండ- మామడుగు, తాటిమిట్ట-కీలపట్ల, పలమనేరు-కృష్ణగిరి నుంచి జీవీకే రోడ్డు, కేజీఎఫ్ - బాలేంద్రపల్లి, కోదండరామాపురం-తిరుమలరాజపురం, అరగొండ - మత్యం, పలమనేరు- నెల్లిపట్ల, కుర్మాయిపల్లి-కోనాపల్లె, ఎంసీబీ రోడ్డు నుంచి తంబుగానిపల్లె, పెద్దపంజాణి సత్రం నుంచి కోలాత్తూరు, ఎంబీటీ రోడ్డు నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు వయా బట్టందొడ్డి, బైపాస్ రోడ్డు నుంచి ఎంసీబీ రోడ్డు వయా చెర్లోపల్లె, నలగాంపల్లె-బండివాండ్లవూరు, చిత్తూరు-గాజులపల్లి, సీజీ రోడ్డు నుంచి ఎంసీబీ రోడ్డు వయా పిల్లయ్యగారిపల్లె, చిత్తూరు-అరగొండ, పుంగనూరు- బైరెడ్డిపల్లె, చిత్తూరు-గుడియాత్తం, చిత్తూరు-అరగొండ నుంచి పాటూరు వయా ఐరాల, పలమనేరు-గుడియాత్తం, చెన్నై-బెంగళూరులో పలమనేరులో బైపాస్ స్ట్రెచెస్ పనులు, కేజీ సత్రం-బంగారుపాళ్యం-మొగిలి వద్ద బైపాస్ స్ట్రెచెస్ పనులు, సరకల్లు-మాధవరం రోడ్డు పనులకు సంబంధించి వివరాలు కోరారు.

## తప్పనున్న అత్యవసర అగచాట్లు

ధర్మవరం : పట్టణాలు, గ్రామాల్లోని ప్రముఖ దేవాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, మహిళా సంఘాల కమ్యూనిటీ భవనాల వద్ద ఉద్యోగులు, ప్రజలకు సరైన మరుగుదొడ్ల వసతి లేక ఒంటికి, రెంటికి నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిపై దృష్టి సారించింది. మరుగుదొడ్లు నిర్మించి ప్రజలకు ఆ ఇబ్బందులు లేకుండా చేయాలని సంకల్పించింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) పథకం కింద కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ (సీఎస్‌సీ) నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలో 147 చోట్ల మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకు రూ.4.41 కోట్లు మంజూరయ్యాయి.

**రూ.3 లక్షలతో ..**




జిల్లాలోని ఎంపిక చేసిన 103 ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు, డ్వాక్రా సంఘాల కార్యాలయాలు, 29 బీసీ వసతిగృహాలు, 7 అంబేద్కర్ గురుకులాలు, 8 ఎస్సీ వసతిగృహాల చోట మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఒక్కొక్క చోట రూ.3 లక్షలతో మూడు మరుగుదొడ్లు, ఒక బాత్రుమ్, లేదా 4 మరుగుదొడ్లు నిర్మించనున్నారు. గ్రామీణ నీటి సరఫరా అధికారుల పర్యవేక్షణలో వాటి నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన జాబితా రూపొందించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు అందాయి. అనువైన స్థలాలను ఎంపిక చేసి ప్రజలకు ఉపయోగపడేలా వాటిని నిర్మించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా వాటి నిర్మాణం పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలివ్వడంతో అధికారులు పనులు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టారు.

**సకాలంలోనే పూర్తి చేస్తాం- మల్లికార్జునప్ప, ఎస్ఈ, ఫామిదా, జేఈ, గ్రా.నీ.శా.** మరుగుదొడ్ల నిర్మాణాల జాబితాను పంచాయతీ కార్యదర్శులకు అందజేశాం. వారు చెప్పిన వెంటనే పనులు మొదలుపెట్టి నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తెస్తాం.

## అలిపిరిలోనే.. ఆటంకాలేల?

తిరుపతి : తిరుమలకు వెళ్లే శ్రీవారి భక్తులు అలిపిరిలోని తనిఖీ కేంద్రం వద్ద అవస్థలు పడుతున్నారు. ఉదయాన్నే తిరుమలకు వెళ్లే భక్తుల సంఖ్య గణనీయంగా ఉంటుండగా తనిఖీల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులు వాహనాల్లో అలిపిరి తనిఖీ కేంద్ర వద్దకు చేరుకుంటారు. సోమవారం ఉదయం 8.45 నుంచి 11.30 వరకు తనిఖీ కేంద్రం నుంచి గరుడ కూడలి వరకు వాహనాలు బారులు తీరడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయాన్నే పలు సేవల్లో పాల్గొనాల్సిన భక్తులు వేళకు అక్కడకు చేరుకోలేకపోతున్నారు. అష్టకష్టాలు పడి సేవా టికెట్లు పొందినప్పటికీ వాటిలో పాల్గొనలేకపోతున్నట్లు మరికొందరు వాపోతున్నారు. కొన్ని రైళ్లు రెండు మూడు గంటలు ఆలస్యం అవుతుండగా తిరుపతి నుంచి తిరుమలకు చేరుకోవడం ఆలస్యమవుతూ బ్రేక్ టికెట్లు జారీ చేసే సమయం సైతం మించిపోతున్నట్లు మరికొందరు వాపోతున్నారు.



**సిబ్బంది సేవలు ఇలా..**
కేంద్రంలో 40 మంది ఎస్పీఎఫ్, 15 మంది విజిలెన్స్ సిబ్బంది ఒక్కో షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తూ ఉంటారు. తనిఖీ నిమిత్తం ఆరు స్కానర్లు ఉన్నాయి. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి తిరుమలకు అనుమతించాల్సి ఉంటుంది. భక్తులను వాహనాల నుంచి కిందకు దింపి వెంట తెచ్చుకున్న లగేజీలను పరిశీలించి ఆ తర్వాత అనుమతిస్తారు. ఇటీవల తిరుమలకు నిషేధిత వస్తువులైన మద్యం, గుట్కా, మాంసాహారం ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలు రవాణా అవుతుండటంతో తనిఖీలు ఆలస్యం అవుతున్నట్లు విజిలెన్స్ అధికారులు పేర్కొంటున్నారు. ఈ అంశంపై తితిదే ఉన్నతాధికారులు, విజిలెన్స్, ఎస్పీఎఫ్ యంత్రాంగం దృష్టి సారించాలని, సిబ్బంది సంఖ్యను పెంచడంతోపాటు అధునాతన స్కానర్లు మరిన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## మట్టిలో కలిసిన నాలుగు వరుసలు

నందికొట్కూరు : నాలుగు వరుసల రహదారి నాణ్యత నవ్వులపాలైంది. రూ.1,179 కోట్లతో నిర్మిస్తున్న కర్నూలు- గుంటూరు (కేజీ) రహదారి పనులు నాణ్యత తప్పాయి. 66.115 కి.మీ. మేర చేపడుతున్న విస్తరణ పనుల్లో నాణ్యమైన మట్టి వినియోగించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది.. ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడ కొట్టుకుపోయింది.. ఇరువైపుల వేసిన మట్టి కట్టలు కోతకు గురయ్యాయి. నన్నూరు నుంచి నందికొట్కూరు వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నన్నూరు టోల్‌ప్లాజా నుంచి జూపాడుబంగ్లా వరకు పరిశీలించగా... వర్షపు నీరు వెళ్లడానికి రోడ్డుకు ఇరువైపుల నిర్మించిన కాల్వలు కొట్టుకుపోయాయి.. సిమెంట్ పనులకు గండి పడింది. మట్టి కట్టకు భారీగా కోత పడింది.

**2023లో పనుల అప్పగింత**
కర్నూలు నుంచి గార్గేయపురం, బ్రాహ్మణకొట్కూరు, నందికొట్కూరు మీదుగా ఆత్మకూరు.. దోర్నాల సెక్షన్ వరకు 66.115 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల 340సి జాతీయ రహదారి పనులు చేపడుతున్నారు. ఫేజ్-1( 35.515 కి.మీ.) కింద రూ.587 కోట్లు, ఫేజ్-2( 30.6 కి.మీ.) కింద రూ.591 కోట్లు కేటాయించారు. 2023 అక్టోబరు 5న గుత్తేదారుకు పనులు అప్పగించారు. అప్పటి నుంచి 730 రోజుల వ్యవధిలో.. 2025 అక్టోబరు 4వ తేదీ నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉంది.

## అనసూయ.. చీరలో స్టన్నింగ్ గ్లామర్ ట్రీట్

టాలీవుడ్ లో స్టార్ యాంకర్ గా తనదైన ముద్ర వేసుకున్న అనసూయ భరద్వాజ్.. సినిమాల్లోనూ తన హవాను కొనసాగిస్తూ దూసుకుపోతోంది. అందం, అభినయం, గ్లామర్, స్టైల్ అన్నీ కలగలిసిన ఆమె.. ఎప్పటికప్పుడు కొత్త లుక్స్ తో అభిమానులను ఆకట్టుకుంటోంది. తాజాగా అనసూయ మరోసారి తన స్టన్నింగ్ లుక్స్ తో సోషల్ మీడియాలో హీట్ పెంచేసింది. వైట్ ఫ్లోరల్ ట్రాన్స్‌పరెంట్ సారీతో గ్లామరస్ లుక్ లో దర్శనం ఇచ్చి అందరినీ షాక్ కి గురి చేసింది. ఈ ఫోటోషూట్ లో అనసూయ హాల్టర్ నెక్ వైట్ బ్లౌజ్ కు మ్యాచ్ అయ్యే ఫ్లోరల్ ప్రింటెడ్ సారీలో అదరగొట్టింది. స్టైలిష్ హెయిర్, మినిమల్ జ్యువెల్రీతో ఆమె ఇచ్చిన పొజెస్ మరో లెవల్ లో ఉన్నాయి. ట్రాన్స్‌పరెంట్ లుక్ తో తన గ్లామర్ ను మరింత హైలైట్ చేసింది. సారీలో గ్లామర్ ను హైలెయ్ చేయడమంటే ఇదే అనిపించేలా



కనిపిస్తోంది. ఒకవైపు అందం, మరోవైపు తన మైమరిపించే ఎక్స్‌ప్రెషన్స్ తో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అనసూయ స్టైల్, ఫ్యాషన్ గురించి చెప్పనక్కర్లేదు. ఆమె ఏ లుక్ లో కనిపించినా ట్రెండింగ్ లోకి వచ్చేస్తుంది. ఇప్పుడు ఈ ట్రెడిషనల్ సారీ లుక్ లో కూడా గ్లామర్ డోస్ పెంచుతూ ఫ్యాన్స్ ని కనువిందు చేస్తోంది. ఆమె కేవలం యాంకర్ గా మాత్రమే కాకుండా ఓ సక్సెస్‌ఫుల్ నటిగా కూడా ప్రూవ్ చేసుకుంది. 'పుష్ప'లో దాక్షయణిగా నటించి మరో లెవల్ లో పేరు తెచ్చుకుంది. త్వరలోనే రానున్న మరికొన్ని బిగ్ మూవీస్ లోనూ అనసూయ కీలక పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగా, నెటిజన్లు ఆమె అందాన్ని చూసి ఫిదా అవుతున్నారు. కామెంట్స్ విభాగంలో 'అమ్మో మైండ్ బ్లాక్ అయిపోయింది', 'అనసూయ స్టన్నింగ్ గ్లామర్ ', 'వైట్ లో ఎంతో అందంగా ఉన్నావ్' అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## పుష్ప 2 కావేరి.. చీరలో అందాల మెరుపులా..

'పుష్ప 2' సినిమా విజయం సాధించడంతో అందులోని ప్రతి పాత్రకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ గా నిలిచింది. ఇందులో 'కావేరి' పాత్రలో నటించిన పావని కరణం ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తన ఫోటోషూట్‌లతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. ఎప్పుడూ సింపుల్ లుక్‌లో కనిపించే పావని, తాజాగా స్టైలిష్ ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోతూ కుర్రాళ్ల గుండెల్లో దడ పుట్టిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే పావని, తాజాగా గోల్డెన్ శారీలో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రాముఖ్యమైన అవార్డు షో కోసం స్టైలింగ్ అన్ని స్వయంగా చేసుకున్నానని తెలిపింది. ఆమె కర్లీ హెయిర్, మినిమల్ మేకప్, జ్యువెలరీతో ఓ రాయల్టీ ఫీల్‌ను తీసుకువచ్చింది. సింప్లిసిటీ లో ఉ ండే అందాన్ని మరోసారి నిరూపించిన ఈ లుక్స్, నెటిజన్లను మాయ చేస్తున్నాయి. న్యెట్ లైట్స్ లో ఆమె ఫోజ్ చేసిన ఫోటోలు హాట్ టాపిక్ గా మారాయి. పావని కరణం కెరీర్ విషయానికొస్తే, ఆమె 'పరేషాన్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. "సమోసా తింటావా శిరీష?"



అనే డైలాగ్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. చిన్నా చితకా సినిమాల్లో నటించిన ఈ అమ్మడు, 'పుష్ప 2'లో కీలక పాత్ర పోషించడం ఆమె కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అయ్యింది. పుష్ప రాజ్ అన్నయ్య కూతురుగా 'కావేరి' పాత్రలో నటించి ప్రేక్షకుల మనసులు దోచుకుంది. ఆ సినిమాలో తన నటన ఎంత బలమైనదో ఇప్పుడు ఈ ఫోటోషూట్‌లోనూ తన గ్లామర్‌తో మరోసారి నిరూపిస్తోంది. సాధారణంగా నటీనటులు వెస్ట్రన్ లుక్స్‌లో హాట్ ఫోటోషూట్‌లు చేస్తుంటారు. కానీ పావని ట్రెడిషనల్ లుక్‌లోనూ అందాన్ని చాటుకోవచ్చు అని ప్రూవ్ చేసింది. ఎప్పుడూ మోడరన్ లుక్‌లో కాకుండా, సింప్లిసిటీ లోనూ ఎంత అద్భుతంగా మెరిసిపోవచ్చో ఈ ఫోటోలు చెబుతున్నాయి. అంతే కాకుండా అవార్డును పట్టుకుని ఇచ్చిన పోజులు ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ లా నిలిచేలా ఉ న్నాయి. త్వరలో పావని మరిన్ని వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో నటించే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది.




## ఫహాద్- జక్కన్న.. ఆ సినిమాలు ఏమైనట్లు?





మాలీవుడ్ ప్రముఖ నటుడు ఫహాద్ ఫాజిల్ కు తెలుగులో కూడా మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ పుష్ప సిరీస్ చిత్రాలతో ఆయన తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. సూపర్ క్రేజ్ కూడా సంపాదించుకున్నారు. పలు మాలీవుడ్ మూవీల టాలీవుడ్ వెర్షన్లతో ఆడియన్స్ ఓ రేంజ్ లో మెప్పించారు. అయితే ఆయన నటించిన ఆవేశం మూవీ ముందు.. బాహుబలి సిరీస్ చిత్రాల ప్రొడక్షన్ హౌస్ ఆర్కా మీడియా కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఫహాద్ తో ఆక్సీజెన్, డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ పేరుతో రెండు సినిమాలు చేస్తున్నట్లు గత ఏడాది మార్చిలో అనౌన్స్ చేసింది.

దర్శకధీరుడు రాజమౌళి సమర్పకుడిగా వ్యవహరిస్తారని తెలిపింది. అంతే కాదు.. రెండు సినిమాలకు సంబంధించిన ఫస్ట్ లుక్స్ ను విడుదల చేసింది. ఆ తర్వాత పలుమార్లు క్యాస్టింగ్ కాల్ అనౌన్స్మెంట్స్ కూడా ఇచ్చింది. కానీ సినిమాలు ప్రకటించి ఏడాదికిపైగా అవుతుంది. మేకర్స్ ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్స్ ఇవ్వడం లేదు. దీంతో ఆ రెండు చిత్రాల గురించి ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది.

అయితే పాన్ ఇండియా లెవెల్ లో రూపొందనున్న ఆ రెండు మూవీస్.. ఇప్పుడు హోల్డ్ లో ఉన్నాయని తెలుస్తోంది. షూటింగ్ ప్రారంభమవ్వడానికి ముందే ఓటీటీ డీల్స్ ను పూర్తి చేయాలని మేకర్స్ భావించారట. కానీ అనుకున్న స్థాయిలో డీల్స్ సెట్ అవ్వడం లేదని సమాచారం. అదే సమయంలో ఫహాద్ తన సినిమాల షెడ్యూల్స్ తో బిజీగా ఉన్నారు. దీంతో ఆ రెండు ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయని సమాచారం. ముఖ్యంగా ఆర్కా మీడియా ఎలాంటి అప్డేట్స్ ఇవ్వడం లేకపోవడం గమనార్హం. అసలు ఆ సినిమాల సంగతేంటని కొందరు నెటిజన్లు క్వశ్చన్ చేస్తున్నారు. ఏం జరుగుతోందని అంటున్నారు. హోల్డ్ లో వెళ్లడానికి ఓటీటీ డీల్సే కారణమా అని కామెంట్లు పెడుతున్నారు. ఇక ఆ రెండు సినిమాల విషయానికొస్తే.. ఆక్సీజెన్ మూవీకి సిద్దార్థ్ నాదెళ్ల, డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ సినిమాకు శశాంక్ యేలేటి దర్శకులుగా వ్యవహరిస్తున్నట్లు ఆర్కా మీడియా తెలిపింది. రెండు సినిమాలకు గాను కాల భైరవ సంగీతం అందిస్తున్నట్లు చెప్పింది. మంచి కంటెంట్ తోనే తీస్తారని ఇప్పటికే క్లారిటీ వచ్చింది. మరి ఆ రెండు చిత్రాలు ఏమవుతాయో వేచి చూడాలి.

## నాని 'ది ప్యారడైజ్'.. ట్రెండుకు తగ్గట్లే డబుల్ డోస్




టాలీవుడ్‌లో ఎప్పుడూ కొత్త కథలతో ప్రేక్షకులను ఆకట్టుకునే నాని, ఈసారి తన కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ కోసం సిద్ధమయ్యాడు. 'దసరా'తో మాస్ హీరోగా మరో స్థాయికి వెళ్లిన నేచురల్ స్టార్, 'ది ప్యారడైజ్' అనే విభిన్న కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఇటీవల నాని ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఈ ప్రాజెక్ట్‌ను 'ఇండియన్ మ్యాడ్ మ్యాక్స్' లా ఊహించొచ్చని చెప్పాడు. నాని ఫస్ట్ లుక్ చూసినప్పుడు అదే ఫీలింగ్ రావడం విశేషం. ఇప్పుడు దీనికి మించి, ఈ కథలో చెప్పాల్సిన అంశాలు చాలా ఎక్కువగా ఉండటంతో, ఒక సినిమాగా మించి మరో పార్ట్ కూడా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. టాలీవుడ్‌లో ఇటీవల భారీ బడ్జెట్ చిత్రాలు రెండు భాగాలుగా తెరకెక్కడం ట్రెండ్‌గా మారింది. ఆ ట్రెండ్‌లోనే 'ది ప్యారడైజ్' కూడా నిలవనుందని తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌లో నాని లుక్ చాలా ఇంటెన్స్‌గా ఉంది. రంగు రంగుల బ్యాక్‌డ్రాప్, నాని వేషధారణ, గడ్డం, మెడలో గొలుసులు, రెండింటికి విడదీయరాని కాకిలా ఉన్న గ్రాఫిక్స్.. ఇవన్నీ సినిమా టోన్‌ను మరింత ఆసక్తికరంగా మార్చేశాయి. అలాగే ట్రాన్స్ జెండర్ అనే షాకింగ్ గాసిప్స్ కూడా వైరల్ అవుతున్నాయి. మాస్ హీరోగా పూర్తిగా కొత్త అవతారం ఎత్తిన నాని, ఈ పాత్రలో రఫ్ లుక్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరచబోతున్నాడు. ఈ లుక్ సినిమాకు సంబంధించిన సస్పెన్స్‌ను మరింత పెంచేలా ఉంది. పైగా ఇది మామూలు కమర్షియల్ సినిమాతో పోల్చదగినది కాదు, కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చిన సినిమా అని ఫస్ట్ గ్లింప్స్‌తోనే అర్థమైంది. 'ది ప్యారడైజ్' భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. 'దసరా'తో మంచి విజయాన్ని అందుకున్న శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తుండటంతో, ఈసారి దర్శకుడి మేకింగ్ మరింత డిఫరెంట్‌గా ఉంటుందని అంచనాలు ఉన్నాయి. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఎప్పుడూ క్వాలిటీ ప్రాజెక్ట్‌లను ప్రొడ్యూస్ చేసే బ్యానర్ అయిన %బాాఎ% సినిమాస్‌లో ఈ మూవీ రూపొందుతోంది. సంగీతం అనిరుధ్ అందిస్తుండటంతో, సినిమా మ్యూజిక్ పరంగా కూడా మరింత క్రేజీగా ఉండే అవకాశం ఉంది. ఈ సినిమాకు భారీ బడ్జెట్ ఖర్చు అవుతోందని, ఇప్పటివరకు నాని చేసిన ప్రాజెక్ట్స్‌లో ఇదే అత్యంత ఖరీదైనదని టాక్. ఫస్ట్ పార్ట్ 2026 మార్చి 26న విడుదల కాబోతోంది. అయితే రెండో భాగం కోసం మాత్రం ఇంకొంత సమయం పట్టే అవకాశం ఉంది. రెండు భాగాలుగా తెరకెక్కించే చిత్రాలు ఎక్కువ టైమ్ తీసుకునే అవకాశం ఉండటంతో, 'ది ప్యారడైజ్ 2' ఎప్పుడు రానుందన్నది ఉత్కంఠ రేపుతోంది. కానీ ఈ కథకు ఒకే సినిమా సరిపోదని, ప్రేక్షకులు రెండు భాగాలుగా చూస్తేనే అసలైన అనుభూతి అందుకుంటారని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ట్రెండుకు తగ్గట్లే నాని ఎలాంటి విజయాలను అందుకుంటాడో చూడాలి.

## ఫేమస్ అవ్వడం కోసమే ఇద్దరి మధ్యా చిచ్చు పెట్టిందా?

ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన చిన్న సినిమాలు సంచలనమైతే అందులో నటీనటులు ఓవవర్ నైట్ లో ఫేమస్ అయిపోతారు. అలాంటి చిన్న సినిమాల్లో ఇటీవల రిలీజ్ అయిన ప్రదీప్ రంగనాద్ నటించి డ్రాగన్ ఒకటి. తెలుగు, తమిళ్ లో ఈ సినిమా మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రదీప్ సంగతి పక్కన బెడితే ఇందులో సెకెండ్ హీరోయిన్ గా నటించిన కయాదు లోహర్ బాగా ఫేమస్ అయింది. అమ్మడు స్కిన్ షోతో కుర్రాళ్లలో కాకలు పుట్టించింది. సొగసరి అందానికి యువత ఫిదా అవుతుంది. సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోనూ నిలిచింది. అప్పుడే తెలుగు సినిమాలు కూడా సైన్ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న ఓ సినిమాలో ఎంపికైందని సమాచారం. అయితే ఈ భామ కోలీవుడ్ లో ఇద్దరు స్టార్ హీరోల అభిమానుల మధ్య పెద్ద చిచ్చే రేపింది. ఇటీవల ఓ కాలెజ్ ఈవెంట్లో అభిమానులు



మీకు ఇష్టమైన హీరో ఎవరని అడిగితే తలపతి విజయ్ పేరు చెప్పింది. సర్ అంటే చాలా ఇష్టమని తెలిపింది. అందులోనూ విజయ్ నటించిన తేరి సినిమా ఎన్నిసార్లు చూసానో? తనకే తెలియదంది. అయితే ఇదే బ్యూటీ గతంలో తన అభిమాన హీరోగా ధనుష్ పేరు చెప్పింది. అతడి హిట్ సినిమాల గురించి తెగ పొగిడేసింది. ఇలా ఇద్దరుహీరోల పేర్లు చెప్పడంతో? ఆ హీరోల అభిమానుల మధ్య చిచ్చు రేగింది. ఇద్దరు హీరోల అభిమానులు కయాదు ను లైక్ చేసిన వారు కావడంతో ఈ కుంపంటి మొదలైంది. కయాదు కు మా హీరో మాత్రమే క్రష్ అంటూ ఇరువురు హీరోల అభిమానులు సోషల్ మీడియాలో యుద్ధానికి తెర తీసారు. అయితే కయాదు ఇలా చెప్పడానికి కారణం ఇద్దరు హీరోల అభిమానుల మధ్య మరింత ఫేమస్ అవ్వం కోసమే ఈ డ్రామాకి తెర తీసిందంటూ మరికొంత మంది అభిమానులు మండి పడుతున్నారు. దీనికి తెర పడాలంటే కయాదు హీరోలిద్దరు సమానమే అంటే తప్ప పంచాయతీ తెగదు.

## ఖుషీ కపూర్.. మరోసారి హీటెక్కించే గ్లామర్ జోష్

బాలీవుడ్ యంగ్ బ్యూటీ ఖుషీ కపూర్ స్టైలింగ్ లో ఎప్పుడూ ఒక ప్రత్యేకత ఉంటుంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. తెల్లని లేస్ ఔట్‌ఫిట్‌లో ఖుషీ తన అందాన్ని మరింతగా హైలైట్ చేస్తూ గ్లామర్ కవర్ లుక్‌లో మెరిసిపోయింది. సూర్యకాంతి తాకుతూ, ఆకర్షణీయమైన పోజులతో కెమెరా ముందు తన అందాన్ని ఒలకబోస్తూ ఖుషీ స్టన్నింగ్ లుక్స్‌తో అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తోంది. ఫోటోల్లో ఖుషీ పూర్తిగా బోల్డ్ లుక్‌లో కనిపిస్తోంది. గోధుమ రంగులో మెరిసే సన్‌కిస్డ్ లుక్ ఆమె బ్యూటీని మరింత హైలైట్ చేసింది. ఫోటో షూట్ లో ఆమె తన గ్లామరస్ అప్పీల్‌తో స్టైలిష్ లుక్స్‌ని హైలెట్ చేసింది. ఆమె వేసుకున్న వైట్ లేస్ డ్రెస్ మోడ్రన్ టచ్‌తో, ఫెమినిన్ గ్రేస్‌తో మెస్మరైజ్ చేసింది. దానికి తగ్గట్టుగా మినిమల్ జువెలరీ, ఓపెన్ హెయిర్ స్టైలింగ్ ఖుషీ అందాన్ని రెట్టింపు చేసింది. ఓ ఫోటోలో ఖుషీ లాజ్ బ్రీజీ మూడ్‌లో



సూర్యకాంతిని ఆస్వాదిస్తున్నట్టు కనిపించగా, మరొక ఫోటోలో సీటింగ్ పోజ్‌లో స్టన్నింగ్ లుక్ ఇచ్చింది. మరికొన్ని ఫోటోల్లో తన స్టైల్ స్టేట్మెంట్‌ను చూపిస్తూ స్నేహితులతో ఎంజాయ్ చేస్తూ కనిపించింది. ఈ ఫోటోషూట్ ఖుషీ గ్లామర్ గేమ్ ఎక్కడికీ వెళ్ళిందో చెప్పడానికి నిదర్శనం. ఖుషీ తన అద్భుతమైన ఫోటో షూట్ లుక్స్ ద్వారా మరోసారి తన ట్రెండీ స్టైల్ సెన్స్‌ను ప్రూవ్ చేసుకుంది.

ఖుషీ కపూర్ బాలీవుడ్‌లో తన ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఆమె స్టైలిష్ అప్పీల్, ఫ్యాషన్ చాయిస్‌లు ట్రెండింగ్‌లో ఉంటున్నాయి. ఈ గ్లామరస్ ఫోటోషూట్ చూస్తే ఖుషీ త్వరలోనే స్టార్‌డమ్‌కు చేరుతుందని చెప్పొచ్చు. ఖుషీ బోల్డ్ స్టెప్పులు, గ్లామరస్ లుక్స్ సోషల్ మీడియాలో గట్టిగానే వైరల్ అవుతున్నాయి. దీంతో అభిమానులు ఆమె డెబ్యూ మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని చెప్పాలి.

PRINTED & PUBLISHED BY SUDHARANI SATTIRAJU #12-8-275/11 F NO 101, VARSHITH VILLA, ALUGADDABAVI, METTUGUDA, SECUNDERABAD 500017 TS , ON BEHALF OF OWNER M L PUBLICATIONS #3-27 , PENUMUDI POST, REPALLE MDL, GUNTUR-522265 AP AND PRINTED AT #3-27, PENUMUDI POST, REPALLE MDL, GUNTUR 522265 AP, PUBLISHED AT #3-27, PENUMUDI POST, REPALLE MDL, GUNTUR 522265 AP , EDITOR MALLIKARJUNA RAO SATTIRAJU, MOBIL NO 9182500098, EMAIL: kanuka.telugudaily@gmail.com